



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 183 | ది.22-10-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 183 | Date : 22-10-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## గవర్నర్ కలిసిన పలువురు ప్రముఖులు



**హైదరాబాద్,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో పలువురు ప్రముఖులు బుధవారం కలిశారు. తెలంగాణ శాసన సభ కార్యదర్శి రెండ్ల తిరుపతి, హైదరాబాద్‌లోని మాతా అమృతానందమయి మఠానికి చెందిన స్వామి అమృతపుత్ర నందపురి , తెలంగాణ ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గవర్నర్‌ను వేర్వేరుగా కలిసి మాట్లాడారు.

# శాంతిభద్రతల్లో ఆదర్శంగా ఏపీ

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

- బాధితులకు భరోసాగా పోలీసు శాఖ
- రాజకీయ ముసుగులో చేసే నేరాలపై ఉక్కుపాదం
- రప్పా రప్పా అంటూ రౌడీయిజం చేస్తే అణచివేయండి
- పోలీసు అమర వీరుల కుటుంబాలకు అండగా నిలుస్తాం



**మంగళగిరి,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ పోలీసు శాఖ దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాక్షించారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, బాధితులకు భరోసా ఏర్పడాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా జీవనం సాగించే పరిస్థితులు కల్పించాలని పోలీస్ శాఖకు సూచించారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్‌లో బుధవారం నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పోలీసులను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఖాకీ అంటే బాధ్యత.. పోలీసు అంటే భరోసా అని సీఎం పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి పోలీసులే ధైర్యం, స్థైర్యమని అన్నారు. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరమవుతున్నారని అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన దసరా ఉత్సవాలను అత్యంత ప్రశాంతంగా ప్రజలు నిర్వహించు కోవటంలో పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని అన్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పదిమంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.



దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.

**శాంతిభద్రతలతోనే పెట్టుబడులు..** ఆంధ్రప్రదేశ్ పోలీసులకు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని చంద్రబాబు అన్నారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడంలో, నక్సలిజాన్ని ఎదుర్కోవడంలో, మత కలహాలను అరికట్టడంలో పోలీసులు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు. శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు పరస్పరం ముడిపడి ఉన్నాయని చెప్పారు. భద్రతపై నమ్మకం ఉన్న ప్రాంతాలకే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటై ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అందుకే తాను అధికారంలో ఉన్నప్పుడల్లా శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ భద్రతకు భంగం కలిగించే కుట్రలను ఛేదించి పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచిందని అభినందించారు. పోలీసు విధుల్లో ధైర్యంతోపాటు మానవత్వం కూడా అవసరమని సీఎం సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని చెప్పారు. వారి సమస్యలను సానుభూతితో విని, గౌరవంగా వ్యవహరించి, సత్వర పరిష్కారం చూపాలని కోరారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని పేర్కొన్నారు.

# శాంతి యుతమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందాం - ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** విడతలవారిగా నియామకాలు చేపడుతూ 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేసి సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగిస్తూ శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఆహారం కల్తీ వంటి మారుతున్న నేర స్వభావాలు, సవాళ్లను ఎదుర్కోవడంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోలీసు అమరవీరుల స్మారక దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరులకు నివాళులర్పించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, శాంతి భద్రతల ప్రాధాన్యత, పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. "పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ఎంతో భావోద్వేగమైన రోజు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరులకు నివాళులు. శాంతిభద్రతల పరిరక్షణలో వారి త్యాగాలను మరువలేనివి. అమరుల కుటుంబాలు ఒంటరి కాదు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ, "వారి త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ హృదయపూర్వక నివాళులు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని" అన్నారు. "ప్రాణ త్యాగం చేసిన వారి కుటుంబాల బాధలను పూర్తిగా తీర్చలేకపోవచ్చు. కానీ వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. పిల్లల చదువు, భద్రత విషయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకుంటుంది" అని చెప్పారు. "రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులు ఒక్కటే సరిపోవు. రోడ్లు భవనాలు నిర్మిస్తే అభివృద్ధి కాదు. ప్రజలు నిర్భయంగా జీవించినప్పుడే ఆ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, ఐటీ, పర్యాటకం అభివృద్ధి చెందాలంటే.. శాంతిభద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యం. అందుకే ప్రజా ప్రభుత్వం పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పోలీసు శాఖను బలోపేతం చేయడానికి 2025 అక్టోబర్ నాటికే దాదాపు 16 వేల మంది కానిస్టేబుళ్లు ఎస్ఐలను నియమించాం. సిబ్బంది కొరతను తగ్గించడానికి కొత్త నియామకాలు చేపడుతున్నాం. 2026లో పోలీస్ శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతించాం అన్నారు విడతలవారిగా భర్తీ చేసుకుంటూ 2028 లోగా పోలీస్ శాఖలో అన్ని భర్తీ చేసి పోలీసు శాఖలో సిబ్బంది కొరత అన్నది లేకుండా చేస్తాం.



ఉమ్మడి రాష్ట్రంలో సైతం ఎన్నడూలేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా ట్రాన్స్‌జెండర్స్‌ను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించి వారి ఆత్మగౌరవాన్ని పెంచామన్నారు విధి నిర్వహణలో వీరమరణం పొందిన కానిస్టేబుళ్లకు గతంలో రూ. 40 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఉంటే దాన్ని ఏకంగా రూ. 1 కోటికి పెంచాం. హెడ్-కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు గతంలో రూ. 45 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ. 1 కోటికి పెంచాం. ఎస్ఐలకు రూ. 45 లక్షలు, ఇన్‌స్పెక్టర్లకు రూ. 50 లక్షలు ఉంటే దీనిని రూ. 1.25 కోట్లకు పెంచామన్నారు. డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులకు రూ. 50 లక్షలు ఉంటే రూ. 1.50 కోట్లు పెంచాం. ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు 1 కోటి రూపాయలు పరిహారం ఉంటే దానిని రూ. 2 కోట్లకు పెంచడం జరిగిందన్నారు..ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవం. మరింత ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు వారి త్యాగాలను గుర్తించడం, వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు, ఇంటి స్థలం ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నాం. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లను అమలు చేస్తున్నాం. భద్రత సంక్షేమ నిధి నుంచి రూ 16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ. 8 లక్షల అందించాలని నిర్ణయించామన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నాం.




## సుప్రీం ఆదేశాల వేళ 19 చోట్ల మున్సిపల్ ఎన్నికలకు బ్రేక్

**అమరావతి ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** ఏపీలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న 19 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల్ని తాత్కాలికంగా వాయిదా వేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆయా మున్సిపాలిటీలు, కార్పోరేషన్లు, నగర పంచాయతీల్లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో నామినేషన్ల గడువు పెంచాలంటూ సుప్రీంకోర్టులో వైఎస్సార్సీపీ దాఖలు చేసిన పిటిషన్ మీద కీలక ఆదేశాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో హుటాహుటిన సమావేశమైన రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాల నుంచి అధికారుల నివేదికలు కోరింది.

**ఏపీలో నామినేషన్ల పొడిగింపుపై సుప్రీం కీలక ఆదేశాలు- వైసీపీకి ఊరట..!**

రాష్ట్రంలో ఈ నెలలో ప్రారంభమైన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ షెడ్యూల్ ప్రకారం ముగిసింది. అయితే వైఎస్సార్సీపీ అభ్యర్థుల్ని నామినేషన్లు వేయనివ్వకుండా టీడీపీ నేతలు అడ్డుకున్నారని, పోలీసులు కూడా చర్యలు తీసుకోలేదని, ఎస్ఈసీకి ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదంటూ విపక్ష పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాగే రాష్ట్రంలో 19 పట్టణ స్థానిక సంస్థల్లో విపక్ష అభ్యర్థులకు కూడా నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పిస్తూ గడువు పొడిగించాలని కోరింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఇవాళ ఎస్ఈసీకి కీలక ఆదేశాలు ఇచ్చింది. వైఎస్సార్సీపీ ఫిర్యాదులు చేసిన 19 స్థానాల్లో నామినేషన్ల గడువు పొడిగించే అంశాన్ని పరిశీలించాలని, రేపు సాయంత్రం కల్లా



దీనిపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఎస్ఈసీని ఆదేశించింది. అలాగే ఈ నెల 25 వరకూ నామినేషన్ల తుది జాబితా ఖరారు చేయవద్దని ఆదేశించింది. ఎస్ఈసీ తీసుకున్న చర్యల నివేదికను తదుపరి విచారణలో తమకు సమర్పించాలని కూడా ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఎస్ఈసీ ఆత్మరక్షణలో పడింది. సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేయకుండా హడావిడిగా చర్యలు తీసుకునే పరిస్థితి లేకపోవడంతో 19 సీట్లలో మున్సిపల్ ఎన్నికలను తాత్కాలికంగా నిలిపేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించిన తర్వాత ఆయా సీట్లలో నామినేషన్ల ప్రక్రియ, ఇతర అంశాలపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. ఇవాళ రాత్రికి జిల్లా ఎస్పీలు, కలెక్టర్ల నివేదికలు వచ్చాక అధికారికంగా దీనిపై ప్రకటన చేసే అవకాశం ఉంది.

## దసరా వేళ తెలంగాణలో దుమ్మురేపిన లిక్కర్ సేల్స్..



**హైదరాబాద్, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా నమోదయ్యాయి. పండుగకు ముందు నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి. అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32 లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి. విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్ నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది.


**CHANGE OF NAME**

I, **JAMALAPURAM SATISH BABU (Old Name), S/o. RAMBABU**, R/o. D. No.7-26, Municipal Office Road, Kondapalli Village, Ibrahimpatnam Mandal, NTR District-521228, A.P. India. I have changed my name as **JAMALAPURAPU SATISH BABU (New Name), S/o. RAMBABU**. Hereafter my name is known as **JAMALAPURAPU SATISH BABU (New Name), S/o. RAMBABU.**

# ఒక్కో కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలి

● మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి ● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ






**విజయవాడ, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదిగేలా ప్రోత్సహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పిలుపునిచ్చారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించడంతో పాటు, విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచించారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా-- 2026 లో భాగంగా, ఎంటర్ప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ ఎస్సెలేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ స్టాల్ (బయ్యర్-- సెల్లర్ మీట్ గ్యాలరీ) లో ఽధవారం మెప్మా, సెర్ప్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తలు, చేతివృత్తుల కళాకారులతో జిల్లా కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఆసక్తిగా పరిశీలించి, వాటి తయారీ విధానం, నాణ్యత, మార్కెటింగ్ అవకాశాలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన బ్యాగులు, చెక్క బొమ్మలు, చెక్కతో రూపొందించిన వీణలు తదితర హస్తకళా ఉత్పత్తులను పరిశీలించిన కలెక్టర్, కళాకారుల నైపుణ్యాన్ని, ఉత్పత్తుల నాణ్యతను అభినందించారు. వినూత్నమైన ఉత్పత్తులను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్న మహిళలకు విస్తృత మార్కెటింగ్ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళలను వ్యాపార రంగం వైపు మరింతగా ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, కొనుగోలుదారులతో నేరుగా వ్యాపార సంబంధాలు ఏర్పడేలా చూడడం, వారి వ్యాపారాలను విస్తరించేందుకు అవసరమైన సహకారం అందించడం కీలకమని పేర్కొన్నారు. వచ్చే ఏడాది సరస్ మేళా నాటికి ప్రస్తుత సంఖ్యకు రెట్టింపు స్థాయిలో మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దే దిశగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మహిళలకు నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణ, ఉత్పత్తుల నాణ్యత పెంపు, మార్కెటింగ్ వంటి అంశాల్లో తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే వారి కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, తద్వారా సమాజం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ సరస్ మేళా వంటి వేదికలు మహిళా సంఘాల ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడంతో పాటు, వారి వ్యాపారాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ వి. శ్రీనివాసరావు రావు, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ ఏపీ డైరెక్టర్లు షీలా శ్రీనివాస్, భవ్య శర్మ, సెర్ప్ అదనపు సీఈఓ ఆర్. శ్రీరాములు నాయుడు, ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కంచుకోట తొలి ఎంపీటీసీ అభ్యర్థిని నెక్కలపు సునీత నామినేషన్






**విస్సన్నపేట,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఒకటవ సెగ్మెంట్ ( టిడిపి కంచుకోట) అభ్యర్థినిగా శ్రీ శ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ నెక్కలపు వెంకట్ సతీమణి పీజీ గ్రాడ్యుయేట్ ఎన్ సునీత తొలి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చక్రాణి, ఎన్నికల నిర్వహణ అధికారులు సిహెచ్ చిన్న రాట్నాలు , కే లక్ష్మీ కళ్యాణిల పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దె), సెగ్మెంట్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను) విశ్రాంత ఆర్ఐఓ ఎన్ జంగమయ్య, తెలుగు మహిళా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదేళ్ల నాగమణి, మార్యామండ మాజీ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర ,జనసేన నాయకులు టి కిషోర్, కమతం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం :కలెక్టర్, ఎస్పీ





**కాకినాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఉదయం 7.30 గంటలకు పరేడ్ ప్రారంభమై, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎం. నరసింహమూర్తి పరేడ్ కమాండర్‌గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ రాక సందర్భంగా, అనంతరం ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాక సందర్భంగా స్మృతి పరేడ్ బృందం గౌరవ వందనం సమర్పించింది. అమరవీరుల స్మరణార్థం పరేడ్ కమాండర్ ఆదేశాల మేరకు "షహీద్ పుస్తక్ తోలి" నిర్వహించిననంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, వారి త్యాగాలు పోలీసు సిబ్బందితో పాటు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి అమరులైన పోలీసు వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ అమరవీరుల పేర్లతో కూడిన రోల్ ఆఫ్ హానర్ ను చదివి వినిపించారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 154 మంది పోలీసులు వివిధ ఆపరేషన్స్ లో ప్రాణత్యాగం చేసి అమరులైనట్లు, వారిలో ఒకరు మన ఆంధ్రప్రదేశ్ నుండి ఉన్నారని పేర్కొన్నారు. అమరవీరులకు గౌరవ సూచకంగా అందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తదుపరి అధికారులు, ఆహ్వానితులు, అమరవీరుల కుటుంబ సభ్యులు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. పరేడ్ ముగిసిన అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారితో ఆత్మీయంగా మాట్లాడి పండ్లు, నగదు సహాయం అందించారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతిబింబించేలా దేవిన సిస్టర్స్ దేవిన సోహిత, దేవిన ధన్యత రూపొందించిన సైకత శిల్పం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూ కాకినాడ వైస్ ఛాన్సలర్ – ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. లావణ్య కుమారి, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ ఎ.బి.జి. తిలక్, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె వెంకటరావు, కాకినాడ పట్టణ సీఐలు, ట్రాఫిక్ సీఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, రిటైర్డ్ పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయలసీమ, పల్నాడు లలో వైసీపీ దాడులు దుర్మార్గం....

● జగన్ హత్య రాజకీయాలు ప్రోత్సహించటం సిగ్గుచేటు. ● టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాతర్ల రమేష్.



**అమరావతి,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ప్రజల సంక్షేమం రాష్ట్ర ప్రగతి అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, కూటమి ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధిని చూసి ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పాతర్ల రమేష్ కోరారు. అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలంటే జగన్ దృష్టిలో హింస రక్తపాతం తన రాజకీయానికి ఎవరు అడ్డొచ్చిన అల్లర్లు చేయించడమే ఆయన లక్ష్యమని ఆయన మండిపడ్డారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నంబర్ వన్ గా నిలపాలన్న రాష్ట్రముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న పట్టించుకోకుండా వైసిపి నేతలు నామినేషన్ కేంద్రాల వద్ద అల్లర్లు గొడవలు చేయడం సిగ్గుచేటుని ఆయన విమర్శించారు. రాయలసీమ పల్నాడులలో వైసీపీ నేతలు టిడిపి నేతలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తిరువూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పెనుమల్లి శ్రావణి నామినేషన్ విత్ డ్రా చేసుకున్న



**తిరువూరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు శ్రావణి దంపతులుజనసేన పార్టీ తరఫున నామినేషన్ వేసిన నా సతీమణి పెనుమల్లి శ్రావణి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నాంమాకు చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తారని నామినేషన్ వేసాం కొన్ని సమీకరణాలవల్ల మాకు రావటం లేదుఅందుకని నామినేషన్ విత్ డ్రా చేసుకున్నాం- డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు కూటమి ప్రభుత్వానికి అన్నివేళలా సహకరిస్తాం జనసేన చైర్మన్ అభ్యర్థి పసుపులేటి మాధవి 28 కౌన్సిలర్ అభ్యర్థులు గెలుపు కొరకు మా వంతు సహకారం అందిస్తాం –డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరరావు దంపతులు

## పెడన నియోజకవర్గంలో జెడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

**పెడన,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను, బంటుమిల్లి గూడూరు మండలాల్లో అభ్యర్థుల ను నియోజకవర్గం ఇంచార్జ్ శొంఠి నాగరాజు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు నిర్ణయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా ఎలక్షన్ కమిటీ నిర్ణయం మేరకు పెడన నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ తరఫున జెడ్పీటీసీ అభ్యర్థులను ప్రకటించినట్లు పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఏపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ శొంఠి నాగరాజుతెలిపారు.

**కృత్తివెన్ను మండలం:** ఉంగరాల రాంబాబు ని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు.

**బంటుమిల్లి మండలం:** కట్ట నాగేశ్వరరావు ని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు.

**గూడూరు మండలం:** మహమ్మద్ అస్లాం ని కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా శొంఠి నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## కలగర వైసీపీ ఎంపీటీసీ పోటీ అభ్యర్థినిగా దేశిరెడ్డి రమా( శ్రీనివాసరెడ్డి)





**విస్సన్నపేట,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామ వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థినిగా దేశిరెడ్డి రమా (శ్రీనివాసరెడ్డి) మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో పోటీ చేసేందుకు కలగర గ్రామపంచాయతీ పరిధిలోని వైసిపి పార్టీ గ్రామాల వారీగా ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మీడియా ముఖంగా తెలియజేశారు. తాను ఏనాడు కలగర గ్రామానికి వచ్చిన సమస్య ఏది వచ్చిన ఎన్నికల సమయంలో సైతం ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా మాత్రమే ముఖాముఖి తెలుసుకొని ఫైనల్ చేయటం జరుగుతుందని ఎంపీటీసీ గ్రామ సర్పంచ్ చివరకు వార్డు నెంబర్ గా ఎవరిని నిలిచాపెట్టాలన్న మీరు ఫైనల్ చేసిన తరువాత దాన్ని నేను ఆమోదించడం జరిగేదని ఇప్పుడు కూడా అంతే అన్నారు. మనం తీసుకున్న నిర్ణయాన్ని శ్రీనివాసరెడ్డికి చెప్పిన తర్వాత ఆయన అభిప్రాయం మనం పరిగణంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. కలగర వైసీపీ పార్టీ సమావేశంలో 200 మంది సభ్యులు హాజరయ్యారు. లక్ష్మీపురం, ములగలపాటివారి గూడెం, కలగర, రామచంద్రపురం గ్రామాల ప్రజల ఏకగ్రీవ అంగీకారంతో దేశి రెడ్డి రామా శ్రీనివాసరెడ్డి ఎంపీటీసీగా పోటీ చేస్తే కలగర సెగ్మెంట్ కు లాభదాయకంగా ఉంటుందని తాము గెలిపించుకుంటామని చెప్పడంతో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనకు తమ సతీమణి సంతానం కుటుంబం ఎలాగో కలగర గ్రామపంచాయతీ కూడా మరొక కుటుంబంగా భావిస్తానని రెండు బ్యాలెన్స్ చేసుకుంటూ తన ఉద్యోగాన్ని నిర్వహిస్తానని తాను సమన్యాయం చేయలేని రోజున పార్టీ నుండి బయటికి వెళ్తానని బరువైన మాటలతో ఆయన చెప్పారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మనం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా ప్రత్యక్ష ఎన్నికలలో ఎన్నెన్నో విజయాలు సాధించడం జరిగింది అన్నారు. పార్టీ ఎప్పుడూ నమ్మిన వారిని మోసం చేయదని నమ్మనివారు మోసపోతూ ఉంటారని చంద్రుపట్ల గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు సూర్యనాడు కాంగ్రెస్ పార్టీలో నేడు వైసీపీ పార్టీలో నమ్మకస్తుడిగా ఉండటం వలన ఆయన కోడలు భూక్యారాణి పుట్రేల ఓసి ఎంపిటిసి నందు గెలిపించి ఎంపీపీగా చేయడం జరిగిందన్నారు. తర్వాత కాలంలో సహకార సంఘం జిల్లా డైరెక్టర్ గా సేవలందించారని ఇదంతా కూడా నమ్మకంతో ముడిపడి ఉందని నమ్మనివారు నష్టపోవడం జరుగుతుందని చరిత్ర చెబుతుందన్నారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీ ఓటు కొరకు సామ దాన బేద దండోపాయాలను అంతకుమించి విలువైన బహుమతులు ఇచ్చేందుకు కూడా ముందుకు వచ్చే పరిస్థితి ఉంటుంది కానీ డబ్బు శాశ్వతం కాదు మాట శాశ్వతం అని విలువలకు విశ్వసనీయతకు అద్దం పడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ మండలంలో వైఎస్ జగన్మోహన రెడ్డి ఇచ్చిన భరోసాతో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో పోరాడి మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి స్థానాలను గెలిచి వైసీపీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డికి బహుమతిగా ఇద్దామని ఆయన చెప్పారు. ఓటు విలువకు ఎంత ధనం తూకం వేసిన సరితూగదనే విషయం మనందరం గుర్తుంచుకోవాల న్నారు. సమిష్టి కృషితో కలిసికట్టుగా మరిన్ని విజయాలు సాధించి చరిత్ర సృష్టిద్దామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డి దామోదర రెడ్డి, జగన్నాధ రావు (దివాణం) గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు, కోపూరి తిరుపతిరావు, సర్వేశ్వరరావు, రమేష్ కేశవ,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శరన్నవరాత్రుల కార్యక్రమాలు





**విస్సన్నపేట,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో శ్రీ మారెమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో అమ్మవారి కుంకుమ పూజ జమ్మి వృక్ష పూజ కార్యక్రమాలతో దేవీ నవరాత్రులు సంబరాలు ముగిశాయని ఆలయ చైర్మన్ తెర్ల శ్రీనివాసరావు తెలియజేశారు.

## కొండలమ్మ సన్నిధిలో ముగిసిన దసరా మహోత్సవాలు...





**గుడ్లవల్లేరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవ రాత్రులు మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయి. శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, విజయప్రాప్తికి శ్రీ లలితా, రుద్ర హవనములు జరిగాయి. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు తూము రాజ్యలక్ష్మి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్-- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ కుంకుమ పూజ, హోమాల్లో పాల్గొన్నారు.

## ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల పై క్రమశిక్షణ చర్యలు..

● ఒక కార్యదర్శికి రెండు వార్షిక ఇంక్రిమెంట్లు కట్.. మరో కార్యదర్శిపై మేజర్ పెనాల్టీకి సిఫార్సు .



**అవనిగడ్డ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** అవినీతి ఆరోపణలతో జిల్లాలో ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల పై పంచాయతీ రాజ్ శాఖ క్రమశిక్షణాచర్యలు చేపట్టినట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు, వల్లూరుపాలెం గ్రామ పంచాయతీల్లో అవినీతి ఆరోపణలపై ఇద్దరు పూర్వపు గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులపై పంచాయతీరాజ్ శాఖ క్రమశిక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. లోకాయుక్త కేసు నెం. 111/2024/బి1 నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ వి.ఆర్. కృష్ణతేజ మైలవరపు ఈ చర్యలు తీసుకున్నట్లు సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ వెల్లడించారు. కార్యదర్శి వి. గంగాధరరావుపై నమోదైన 24 ఆరోపణల్లో 22 రుజువు కావడంతో, రూ. 1,91,447 మేర అవినీతి జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన నేపథ్యంలో రెండు వార్షిక ఇంక్రిమెంట్లను కట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మరో కార్యదర్శి ఎం. ఝాన్సీరాణిపై నమోదైన 36 ఆరోపణల్లో 33 రుజువు కాగా, రూ. 2,98,191 మేర అవినీతి జరిగినట్లు పేర్కొంటూ మేజర్ పెనాల్టీ విధించే అంశంపై విజిలెన్స్ కమిషన్‌కు నివేదిక సమర్పించారని చెప్పారు. ఈ రెండు పంచాయతీల్లో కలిపి రూ. 4,89,637 మేర అవినీతి జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొంటూ 2024లో సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని విలేఖరుల సమావేశంలో పాల్గొన్న మరో సామాజిక కార్యకర్త శిరివెళ్ళ గౌరి వెళ్ళడించారు. జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుపై లోకాయుక్త విచారణ చేపట్టి పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ నుంచి నివేదిక కోరిందని శిరివెళ్ళ గౌరి అన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్, విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి సంయుక్తంగా విచారణ జరిపి నివేదిక సమర్పించారని చెప్పారు. ఝాన్సీరాణిపై తదుపరి క్రమశిక్షణ చర్యలకు విజిలెన్స్ కమిషన్ అనుమతి రావాల్సి ఉందని తెలిపారు. ఈ కేసును నవంబర్ 10న రాష్ట్ర లోకాయుక్త విచారించనున్నట్లు జంపాన శ్రీనివాసగౌడ్ తెలిపారు.

## సాయంత్రానికి జోరు అందుకున్న ఎంపీటీసీ నామినేషన్లు





**విస్సన్నపేట,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చక్రాణి ప్రత్యక్ష పర్యవేక్షణలో తొలిరోజు 12 నామినేషన్లు కూటమి మరియు వైసిపి పార్టీలకు సంబంధించి దాఖలు చేయడం జరిగింది అని రిటర్నింగ్ అధికారి చక్రాణి తెలియజేశారు. విస్సన్నపేట సెగ్మెంట్ 1 ఎన్ సునీత, సిగ్మెట్ 5 మఱ్ఱి బోయిన వెంకటేశ్వరరావు, నరసాపురం ఉమ్మడి భాగ్యశ్రీ, పుట్రేల సెగ్మెంట్ ఒకటి కోలికపోగు సర్వేశ్వరరావు టిడిపి పార్టీ అభ్యర్థులుగా తెల్లదేవరపల్లి భూక్య వెంకటేశ్వరరావు, భూక్య బుజ్జి తాత కుంట్ల మేడా దివ్య, మిరియాల పద్మజ వైసిపి పార్టీ అభ్యర్థులుగా మొత్తం 14 నామినేషన్లు వేసినట్లు చెప్పారు.

## దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డికి.. శుభాకాంక్షలు తెలిపిన జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య



**జవహర్ నగర్, అక్టోబర్ 21(వార్తా ప్రభ):**దసరా పండుగ సందర్భంగా జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాషవోని కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్ మేకల కావ్య, అల్లూరి రాజశేఖర్ కలిసి మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజవహర్‌నగర్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పద్మానగర్ మహిళలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ఎల్పీ విప్ కేపీ వివేకానంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం నియోజకవర్గ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2, రింగ్ రోడ్, రోడ్ నంబర్ 20, 21 కాలనీల మహిళలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాసేవలో నిరంతరం ముందుంటూ నియోజకవర్గ ప్రగతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భగవంతుని ఆశీస్సులు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, ప్రముఖులు భాగ్యలక్ష్మి, భవాని, స్వరూప, వేణితో పాటు స్థానిక కాలనీల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు తమ శుభాభినందనలు అందజేశారు.

## ఘనంగా ముగిసిన నాద బ్రహ్మోత్సవం - 26 భక్తి సంగీత కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**అన్నమాచార్య భావనా వాహిని ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పది రోజులపాటు నిర్వహించిన నాదబ్రహ్మోత్సవం--26 భక్తి సంగీత కార్యక్రమాలతో ఘనంగా ముగిసింది. ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయని గాయత్రి నారాయణన్ అన్నమయ్య సంకీర్తనలను ఆలపించి భక్తులను అలరించారు. 'గోదావరి' చిత్రంలోని 'రామచక్కని సీతకి' పాటతోపాటు 'అదివో అల్లదివో', 'కొండలలో నెలకొన్న', 'బ్రహ్మమొక్కటే' వంటి సంకీర్తనలతో సభికులను ఆకట్టుకున్నారు. విష్ణు సహస్రనామం, లక్ష్మీ అష్టోత్తరం, అన్నమాచార్య అష్టోత్తరం, లలితా సహస్రనామ పారాయణాలతో కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రజాసంబంధాల అధికారి, రచయిత జ్వాలా నరసింహారావు, పాత్రికేయుడు బండారు శ్రీనివాసరావు, ఆకాశవాణి మాజీ స్టేషన్ డైరెక్టర్, రచయిత నాగసూరి వేణుగోపాల్ సంస్థ నిర్వహిస్తున్న సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను అభినందించారు. అన్నమయ్య సంకీర్తనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. పద్మశ్రీ డా. శోభారాజు మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు అన్నమయ్య సాహిత్య ప్రచారానికి, యువ కళాకారులను ప్రోత్సహించడానికి వేదికగా నిలిచాయి. కార్యక్రమం ముగింపులో అన్నమాచార్య భావనా వాహిని మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్, నిర్వాహకులు అతిథులు, కళాకారులను సత్కరించారు. అనంతరం శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామివారికి మంగళహారతి సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే గాంధీతో దసరా సందర్భంగా కాంగ్రెస్ నేత గౌతమ్ గౌడ్ భేటీ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ హాఫిజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గౌతమ్ గౌడ్ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీకి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, జవహర్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గజ్వేల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.
**జవహర్ నగర్, అక్టోబర్ 21(వార్తా ప్రభ)**

# దసరా సందర్భంగా అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ దంపతులు

### విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించండి- ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ



**కూకట్‌పల్లి, అక్టోబర్ 21(వార్తా ప్రభ):**విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ తన సతీమణి శ్యామలాదేవితో కలిసి కూకట్‌పల్లిలోని చితారమ్మ అమ్మవారిని, సుమిత్రానగర్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ సమక్షంలో వేద పండితులు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, అమ్మవార్ల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యుత్తును ఆదా చేయండి.. నీటిని పొదుపుగా వాడండి అని ప్రజలకు సందేశమిచ్చారు. వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంతరావు, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

# డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యం, మరణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి

**- జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ-చైర్మన్ షేక్ షావలి డిమాండ్. - జవహర్ నగర్ డంపింగ్ యార్డు విషవాయువుల మహమ్మారికి మహ్మద్ సలీం(40) అనే అమాయక ప్రాణం బలి.-భయం, ఆర్థిక ఇబ్బందుల వలన రాంకీ సంస్థపై పోలీసు కేసుకు అంగీకరించని కుటుంబ సభ్యులు.**



**జవహర్ నగర్, అక్టోబర్ 21(వార్తా ప్రభ):**కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిగల, గబ్బిలాలపేట, ఈస్ట్ నందమూరి నగర్ కు చెందిన మహ్మద్ సలీం (40 సం.రాలు) అనే వ్యక్తి 2026, అక్టోబర్-20, మంగళవారం తెల్లవారు జామున ఊపిరి ఆడక, ఉక్కిరిబిక్కిరి అయ్యి హఠాన్మరణం చెందారని ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి, జేఏసి కన్వీనర్స్ బహుజన రక్షణ సమితి మహ్మద్ జావేద్, వైఎస్సార్ నగర్ శారద బుధవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల వరుసగా సంభవిస్తున్న మరణాలపై డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలకు అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గుర్తుచేశారు. అంబేద్కర్ నగర్ చెందిన డి.అరుణ, గబ్బిలాలపేట గాదరి సోమయ్య, వైయస్సార్ నగర్ బొల్లం క్రిష్ణా లాంటివారు శ్వాస సంభందింత సమస్యలతో అర్ధాంతరంగా కన్నుమూశారని ఆరోపించారు. మృతుడు సలీంకు ఎలాంటి చెడు అలవాట్లు లేవని, నాలుగు చక్రాల చెక్క బండిపై ఉల్లిగడ్డల వ్యాపారం చేసుకుంటూ భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడని సుమారు రెండు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం గద్వాల జిల్లా, గట్టు మండలం, గొల్లపల్లి గ్రామం (గొర్లకాం) నుండి జవహర్ నగర్ ప్రాంతానికి వలస వచ్చి స్థిరపడ్డాడని గుర్తుచేశారు. గత రెండు, మూడు నెలలుగా రాంకీ డంపింగ్ యార్డు నుండి వెలువడుతున్న తీవ్ర దుర్వాసన, ముఖ్యంగా అర్ధరాత్రి పూట వెలువడే విష వాయువులు, పొగలతో ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉందని, భరించలేని దుర్గంధంతో రాత్రంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు వాపోయారని అన్నారు. పొమ్మనలేక పొగ బెట్టిన చందంగా శాశ్వత డంపింగ్ యార్డు ప్రాంతంగా జవహర్ నగర్ ను మార్చే కుట్రలో భాగంగా స్థానిక పరిసర ప్రాంతాల ప్రజలను వెళ్ళగొట్టేందుకు ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తమ ఆగ్రహాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. ప్రజల నుండి పలు సందేహాలు, అనుమానాలు వ్యక్తం అవుతున్న క్రమంలో ప్రజా ఆరోగ్యం, వరుసగా సంభవిస్తున్న అసహజ మరణాలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రాంకీ చెత్త డంపింగ్ యార్డును జవహర్ నగర్ ప్రాంతం నుండి శాశ్వతంగా తొలగించే చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. పసలేని అఖిలపక్షంలాంటి వేదికలతో ప్రజలను ఇంకెంత కాలం మోసగించలేరని గుర్తుచేశారు. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని కూడా పీల్చి పిప్పి చేస్తున్న ఈ రాంకీ మహమ్మారి డంపింగ్ యార్డు ఇంకా ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్ నగర్, దమ్మాయిగూడ, కీసర, యాప్రాల్, చెర్లపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్న క్రమంలోఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే, ఎం.పి. మరియు డిసిసి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు ఎలాంటి మీనవేశాలు లెక్కించకుండా, ప్రజల ప్రాణాలు హరిస్తున్న రాంకీ డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేతకు, గ్రేటర్ హైదరాబాద్ నుండి జవహర్ నగర్ కు చెత్త తరలింపును వెంటనే నిలిపివేసేలా ఐక్యంగా స్పందించాలని కోరారు. మృతుడు మహ్మద్ సలీం కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి, అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాంకీ సంస్థ నుండి వెలువడుతున్న విష వాయులు, దుర్వాసనలపై అకాల మరణానికి గురైన బాధిత సలీం కుటుంబ సభ్యులచేత వైద్య, పోలీసు శాఖల ద్వారా వాస్తవాలు నిగ్గు తేల్చడానికి గాలీ, నీరు, భూమి నాణ్యతపై పరీక్షలు చేయించేలా కేసు నమోదు చేయించి, విచారణ జరిపించాల్సిన అవసరాన్ని జేఏసి గుర్తించిందని, కానీ వారి భయం, ఆర్థిక సమస్యలు, బంధువుల ఆందోళనల నేపథ్యంలో పోస్టుమార్టం, పోలీసు కేసు లాంటి వాటికి అంగీకరించ లేకపోయారని చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్స్ మహ్మద్ జావేద్, శారద పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# అటవీ ఉత్పత్తుల తో చేసిన వస్తువుల వినియోగం ఆరోగ్యానికి మేలు.

### - ట్రైబల్ మేళ ఆది బజార్ ముగింపు వేడుకలో కేంద్ర మంత్రి దుర్గా దాస్





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**మాదాపూర్ శిల్పారామంలో నిర్వహించిన ట్రైబల్ మేళ 'ఆది బజార్' ముగింపు వేడుకలకు కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి,ఎంపీ దుర్గాదాస్ ఉయికే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ హస్తకళాకారులు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, వారు తయారు చేస్తున్న ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. అటవీ ఉత్పత్తులతో స్వచ్ఛంగా తయారు చేసిన వస్తువుల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఆదివాసీ కళాకారుల వద్ద ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సుస్మిత మిశ్రా శిష్య బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలో జగన్నాథ స్తుతి, స్థాయి, బాటు, పల్లవి, దుర్గ స్తుతి అంశాలను ప్రదర్శించింది. దేవి గిరీష్ శిష్య బృందం కూచిపూడి నృత్యంలో పూర్వరంగం, సూర్య స్తుతి, గజవదన బెదువే, బ్రహ్మాంజలి, దశావతారం, శంభో మహాదేవ, నమశ్శివాయతే వంటి అంశాలను ప్రదర్శించి అలరించింది. కళాకారులు లోహిత, మనవి, అనఘా, జాహ్నవి, జస్మిత, జోషిక తదితరులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక.

### -మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**దసరా పండుగను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్‌లోని హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం ఆవరణలో శమీ పూజ, రావణ దహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో, కన్నేపల్లి రామచంద్రమూర్తి అయ్యవారి పర్యవేక్షణలో వేడుకలు జరిగాయి. శమీ పూజ అనంతరం నిర్వహించిన రావణ దహన కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. జై శ్రీరామ్ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, ప్రతి ఏటా రామాలయం ఆవరణలో అయ్యవారి పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని శ్రీరామచంద్రమూర్తిని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకుడు రాగం అనిరుధ్ యాదవ్, రాగం జాగృతి సాయి, రాగం అభిషేక్ యాదవ్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఏం.పి. వేం నరేందర్ రెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, అక్టోబర్ 21(వార్తా ప్రభ):**విజయ దశమి సందర్భంగా కుటుంబ సమేతంగా వెళ్ళి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి దంపతులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి ఈ పవిత్ర సందర్భాన ఆయనకు మంచి ఆరోగ్యం, సంతోషం, ఐశ్వర్యం కలగాలని మరియు మరిన్ని విజయాలు సాధించాలని దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

## భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

**డివిజన్ అభివృద్ధి నా ధ్యేయం**
**చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.**



**జవహర్ నగర్, అక్టోబర్ 21(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోనిచంద్రపురి కాలనీ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులను డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ... డివిజన్ అభివృద్ధి నా ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, జోగి సునీత, సీనియర్ నాయకులు రజిత గోపాల్, నర్ర మహేష్, భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్ కదం, మైనారిటీ అధ్యక్షులు ఎండీ గౌస్, స్థానికులు బషీర్, షఫీ, శ్రీరామ్, నాగరాజు, శ్రీనివాస్, స్రవంతి, స్వామి గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**పొలం నుంచి ఇంటికి వస్తుండగా ప్రమాదం..**
**వేపాలగడ్డలో విషాదఛాయలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వేపాలగడ్డ గ్రామంలో రోడ్డు ప్రమాదం విషాదాన్ని నింపింది. పొలం నుంచి ఇంటికి తిరిగి వస్తున్న చెన్నుబోయిన సత్యనారాయణ (50) రోడ్డు దాటుతుండగా మణుగూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రమాద ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .సమాచారం అందుకున్న సుజాతనగర్ పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 21 (వార్తాప్రభ):**దసరా పర్వదినాన్ని పుర స్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిం చిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బెజవాడలో వైసీపీ థర్డ్ ప్లేస్ లోకా ?

విజయవాడ ఏపీలో రాజకీయ గుండె కాయ లాంటిది అన్నది తెలిసిందే. రాజకీయ రాజధానిగా ఈ నగరానికి పేరుంది. ఈనాటి మాట కాదు, వందేళ్ళకు పూర్వం నుంచే ఈ నగరానికి ఆ ఘనత ఉంది. దానికి కారణం అన్ని ప్రాంతాలకు మధ్యన ఉండడం భౌగోళికంగా కీలకమైన అంశం. అలాగే చైతన్యవంతులైన ఓటర్లు ఇక్కడ ఎక్కువగా ఉంటారు. రాజకీయ వేడి కూడా అలాగే ఉంటుంది. బెజవాడలో ప్రధాన సామాజిక వర్గాల ఆధిపత్యం కూడా కొనసాగుతూ వస్తుంది. పార్టీలు కాలాలు రాజకీయాలు వేరు అయినా ఆ సామాజిక వర్గాలు మాత్రం ఎపుడూ ఫోర్ ఫ్రంట్ లోనే ఉంటాయి. రేసులో ఎపుడూ టాప్ చైర్ కోసం దూకుడు చేస్తూనే ఉంటాయి. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు బెజవాడ కార్పోరేషన్ రాజకీయం ఇపుడు మచి హీట్ మీద ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలి విడతలో ఈ నెల 28న జరిగే ఎన్నికలలో బెజవాడ మీదనే ఏపీ మొత్తం ఫోకస్ ఉంది. దానికి కారణం ఇక్కడ వంగవీటి రంగా కుమారుడు రాధా దాదాపు 12 ఏళ్ళ తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడం. ఆయన చివరి సారిగా 2014లో వైసీపీ తరఫున విజయవాడ తూర్పు అసెంబ్లీ సీటుకు పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు. ఆ తరువాత 2019, 2024లలో పోటీ చేయలేదు. దాంతో పాటు విజయవాడ నగరం మొత్తాన్ని ప్రభావితం చేసే మేయర్ సీటుకు రాధా ఫోకస్ చేయడం కూడా అతి పెద్ద రాజకీయ చర్చగా ఉంది. ఆయన రాష్ట్ర మంత్రి అవుతారని అంతా ఆశిస్తున్న వేళ మేయర్ గా బరిలోకి దిగడం ఏమిటి అన్నది కూడా అంతా చర్చిస్తున్నారు. అయితే మేయర్ పదవి కూడా మామూలుది కాదు కాబట్టి రాధా డెసిషన్ ఓకే అంటూ మద్దతుదారులు అయితే యమ జోరు మీద ప్రచారం చేస్తున్నారురాధా పోటీకి దిగడమే ఒక సర్ ప్రైజ్ అనుకుంటే మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు మేయర్ పదవికి పోటీ పడడం మరో సర్ ప్రైజ్ గా ఉంది. ఏబీవీ రాష్ట్ర స్థాయిలో పేరున్న అధికారి. ఆయన వచ్చే ఎన్నికల్లో ఎంపీగా కానీ ఎమ్మెల్యేగా కానీ పోటీ చేస్తారు అని అంతా అనుకున్నారు. కానీ ఆయన మేయర్ కి పోటీ అంటూ సంచలనం సృష్టించారు. అలాగే ఇండిపెండెంట్ గా అని మరో సర్ ప్రైజ్ ఇచ్చారు. దాంతో ఏబీవీ పోటీ కూడా ఆసక్తిని పెంచుతోంది. ఏబీవీ రాజకీయ నాయకుడు కాదు, కానీ ఆయన పోటీ మీద ఎందుకు అంత ఆసక్తి అంటే ఆయన సీనియర్ మోస్ట్ అధికారిగా పనిచేసిన వారు. ఇక ఆయన పదవిలో ఉండగా ఒక పార్టీ నుంచి రాజకీయ విమర్శలు ఎదుర్కొన్నారు. ఆయన ఇపుడు రేసులోకి దిగడంతో ఆయనకు మద్దతు ఏ వైపు నుంచి వస్తుంది అన్నది కూడా చర్చగానే ఉంది. అయితే ఇక్కడ రాజకీయంతో పాటు సామాజిక సమీకరణలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ముందే చెప్పుకున్నట్లుగా బెజవాడ అనగానే రెండు ప్రధాన సామాజిక వర్గాల ఆధిపత్యం ఎపుడూ ఉంటుంది. అలా ఒక బలమైన సామాజిక పక్షానికి చెందిన ఏబీవీ పోటీకి దిగడంతో ఎవరికి దెబ్బ ఏమిటి అన్నది కూడా చర్చగా ఉంది. ఇక వైసీపీ అయితే కూటమి ఎత్తుకు పై ఎత్తు వేయాలని చూసింది. ఒక దశలో యువ నేత దేవినేని అవినాష్ ని రంగంలోకి దించాలనుకుంది. కానీ అది కుదరలేదు, దాంతో రాయన భాగ్యలక్ష్మిని పోటీకి రెడీ చేసింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ అన్న కార్డుతో వైసీపీ రంగంలో ఉంది. అయితే కూటమి వర్సెస్ వైసీపీ అన్నపుడు ఎంతో కొంత ఓటు వైసీపీకి పడేది. కానీ ఇపుడు ఏబీవీ రంగంలో ఉండడంతో వైసీపీకి మరింత ఇబ్బందికరమైన పరిస్థితి అని అంటున్నారు. గత ఎన్నికల్లో వార్డు కార్పోరేటర్ గా గెలిచి మేయర్ అయ్యారు ఆమె. దాంతో ఆమె నగరం మొత్తానికి మేయర్ గా కొంత వరకూ పరిచయం ఉన్నా రాజకీయ పట్టు ఆ విధంగా లేదని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏబీవీ కూడా గెలుపు సంగతి పక్కన పెడితే తనకు భారీగా ఓట్లను దక్కించుకునే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు అని అంటున్నారు.

## శ్రీ బాల భద్రా దేవీ రూపంలో దర్శనమిచ్చిన
# దేవీ కరుమారి అమ్మన్ వారు

**అమ్మవారి సన్నిధిలోమాతల దీక్షా విరమణ**
**ఓం శక్తి పరా శక్తి నినాదాలతో మర్మోగిన ఆలయ ప్రాంగణం**







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :వార్త ప్రభ ప్రతినిధి** శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో జరిగుతున్న దసరా మహోత్సవాలు ముగింపులో భాగంగా బుధవారం అమ్మవారి సన్నిధిలో అమ్మవారి దీక్షలు చేపట్టిన వందలాది మంది మాలాధారులు వేద మంత్రాలు మధ్య దీక్షలు విరమించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఓం శక్తి పరా శక్తి నినాదాలు మర్మోగాయి. బుధవారం అమ్మవారు దసరా మహోత్సవాల్లో శ్రీ దేవి కరుమారి అమ్మ వారు శ్రీ బాల భద్రా దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారి సన్నిధిలో హోమాలు నిర్వహించారు.శ్రీ దసరా శరన్నవరాత్రి మహోత్సవం-2026 లో భాగంగా మిల్క్ ప్యాక్టరీ సమేపంలో సీ వీ ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో దసరా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ దేవి కరుమారి అమ్మ వారుశ్రీ బాల భద్రా దేవి రూపం లో దర్శనం ఇచ్చారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక హోమం నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అలాగే భక్తులు అమ్మవారికీ భక్తి శ్రద్దలతో సారె సమర్పించారు. పీఠదిపతి శ్రీశ్రీశ్రీ కరుణానందనాథ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

## కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చెప్పింది చేసింది

**నేనూ ఇచ్చిన హామీలు నెర వేరుస్తా**
**స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిరంతరం పాటు పడతాలి**
**55 వ, డివిజన్ కూటమి బలపరిచిన తెదేపా అభ్యర్థి పెద్ది రమేష్**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** కూటమి లోని తెదేపా పాలనలో ఇప్పటి వరకూ ప్రజలకు ఇచ్చిన హామీలు రాష్ట్రంలో నెరవేర్చడం జరిగిందని అలాగే తనుకూడా ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి నిరంతరం పాటు పడతానని దయచేసి తనకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గంలోని 55 వ, తెదేపా అభ్యర్థి పెద్ది రమేష్ స్థానిక ఓటర్లు ను వేడుకొన్నారు. బుధవారం అయన డివిజన్ లో ఎన్నికల ప్రచారం చేశారు. మేయర్ గా వంగవీటి రాధా కృష్ణ కు గ్లాస్ గుర్తుకు, కార్పొరేటర్ గా తనకు సైకిల్ గుర్తు పై తమ పవిత్ర మైన ఓటెయ్యాలని రమేష్ అభ్యర్థించారు. స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని అయన ఓటర్ల కు హామీ ఇచ్చారు.

## 34వ డివిజన్లో టిడిపి అభ్యర్థిని పొనుగుపాటి విజయలక్ష్మి ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21: (వార్త ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 34వ డివిజన్లో తెలుగుదేశం అభ్యర్థినిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని 34 వ డివిజన్ టిడిపి అభ్యర్థిని పొనుగుపాటి విజయలక్ష్మి ఓటర్లను కోరారు. బుధవారం ఆమె నూతన 34 డివిజన్లోని పలు ప్రాంతాలలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, పశ్చిమ టిడిపి ఇన్చార్జ్ బుద్ధ వెంకన్న లకు తనకు పోటీ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన మామగారు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య ఈ డివిజన్ అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారని చెప్పారు. తనను కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని ఆమె చెప్పారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తూ వస్తున్నానని చెప్పారు. ఈ ఎన్నికల్లో తన కోడలు విజయలక్ష్మికి అఖండ విజయం చేకూర్చాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 45వ డివిజన్ లో పిళ్ళా కళ్యాణికి మద్దతుగా వెలంపల్లి, రాయన భాగ్యలక్ష్మి ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21: (వార్త ప్రభ ప్రతినిధి)** స్థానిక 45వ డివిజన్ లో వైసీపీ అభ్యర్థిని పిళ్ళా కళ్యాణిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కోసం కళ్యాణిని గెలిపించాలని కోరారు. అలాగే రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిని, కార్పొరేటర్ అభ్యర్థినిగా కళ్యాణిని గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. 45 డివిజన్ పర్యటనలో కార్పొరేటర్ అభ్యర్థిని పిళ్ళా కళ్యాణి, వైసిపి డివిజన్ ప్రెసిడెంట్ పిళ్ళా సూరిబాబు (జగ్గు), నాయకులు అయితా కిషోర్, శిరం వెంకట్రావు, కోరికాని నాగు, బేవర చిన్న, దాసిన ఏసు , పిళ్ళా దుర్గారావు,నాగూర్, బడే మనోహర్, అమరనాద్, గురువులు,చొక్కార వెంకటేష్, కుంచం ఏసు, తొత్తడి వరలక్ష్మి, షేక్ సయ్యద్, చిచ్చా, సోమేశ్,తమ్మిన రఘు,మజ్జి మురళి,దుక్క హరి,రాధా, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమలో వైఎస్సార్సీపీ భారీ ఎన్నికల ప్రచార పాదయాత్ర

**మాజీ మంత్రి వెలంపల్లి, మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన ప్రచారం**







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయవాడ పశ్చిమలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ఎన్నికల ప్రచార పాదయాత్ర అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఉదయం 7:00 గంటలకు 42వ డివిజన్ మిల్క్ ప్రాజెక్ట్ వద్ద గల అడ్డ రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్రలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ పాదయాత్ర 42వ డివిజన్ నుంచి మొదలై వరుసగా 43, 44, 45, 46, 47, 48 మరియు 31వ డివిజన్ల అడ్డ రోడ్ల మీదుగా మల్లికార్జునపేట అడ్డ రోడ్డు చివరి వరకు సాగింది. అనంతరం బ్రాహ్మణ వీధి నుంచి నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు నేతలు యాత్రను కొనసాగించారు. దారిపొడవునా స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు మంగళ హారతులతో నేతలకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్ఛార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ నగర మేయర్ అభ్యర్థి శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి పాల్గొని స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. వీరితో పాటు ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు దేవత నాగ లక్ష్మి, కర్నాటి రమా దేవి, కూరాకుల నాగేశ్వరరావు, పిళ్ల కళ్యాణి, తుపాకుల శ్రీ లక్ష్మి, గురుమహంతు ఉమా మహేశ్వరరావు, తంగెళ్ల రామచంద్రరావు, మండెపూడి ఛటర్జీ మరియు పలువురు పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటికీ తిరుగుతూ 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... పశ్చిమ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తున్న తమ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ అభ్యర్థులతో పాటు నగర మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపించి నగర సమగ్రాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమం మరియు అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభంజనం సృష్టించి ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 41వ డివిజన్‌లో టిడిపి అభ్యర్థి కొండ జమలయ్య విస్తృత ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21: (వార్త ప్రభ ప్రతినిధి)**నగరపాలక సంస్థ ఎన్నికల్లో 41వ డివిజన్ నుంచి జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ అభ్యర్థి కొండా జమలయ్య బుధవారం రోటరీ నగర్, బ్రహ్మయ్య నగర్, భగత్‌సింగ్ నగర్, శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జమలయ్య ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ 41వ డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, వీధి దీపాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. 40వ డివిజన్ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తాను పని చేస్తానని చెప్పారు. ఈనెల 28వ తేదీన జరిగే నగరపాలక సంస్థ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో 41వ డివిజన్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణ, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాటి రమా దేవీ ని అఖండ మెజార్టీ తో గెలిపించండి

**మాజీ మేయర్, వైసీపీ మేయర్ అభ్యర్థిని రాయన భాగ్యలక్ష్మి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కర్నాటి రమాదేవికి మద్దతుగా కొండ ప్రాతంలో ఇంటింటి ప్రచారం**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో 43వ డివిజన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ అభ్యర్థి కర్నాటి రమాదేవిని అఖండ మెజారిటీ తో గెలిపించాలని మాజీ మేయర్, నగర మేయర్ అభ్యర్థిని రాయన భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. మేయర్ గా తనకి కార్పొరేటర్ గా రమాదేవీకి ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని ఆమె విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన ఎన్నికలు ప్రచారంలో తన శ్రీమతి రమాదేవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కర్నాటి రాంబాబు కోరారు. డివిజన్‌లోని కొండ ప్రాంతంలో తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తాగునీటి పైపులు లేకై తాగునీరు. వృధా గా పోతున్న ప్రాంతాలు, మురుగు నీరు పారుదల లేకుండా మురుగు పేరుకొన్న ప్రాంతాల్లో కర్నాటి దంపతులకు పరిశీలించారు ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.కర్నాటి రమాదేవి మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్‌లోని ప్రజా సమస్యలను గుర్తించి, పారిశుద్ధ్యం, కాలువలు, వీధిలైట్లు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వంటి ప్రజా సమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించి, పరిష్కారానికి పోరాడతానన్నారు. స్థానికంగా పుట్టి పెరిగిన తమకు ప్రజలు మద్దతుగా నిలిచి రమాదేవిని గెలిపించాలని కర్నాటి రాంబాబు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కొండ ప్రాంత వాసుల సమస్యలపై తాను దృష్టి పెడతానని అన్ని వేళ లా తాను అందరికి అందుబాటులో ఉంటానని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి తనను అత్యంత మెజారిటీ తో గెలిపించాలని రమాదేవీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## 51వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం



వించిపేటలో పర్యటించిన మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి షేక్ సలీం తరఫున మాజీ మంత్రి, పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెల్లంపల్లి శ్రీనివాసరావు బుధవారం వించిపేటలో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సలీంను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వెల్లంపల్లి మాట్లాడుతూ.. డివిజన్‌లో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల మద్దతుతో వైఎస్సార్‌సీపీకి ఆదరణ ఉందని, 51వ డివిజన్‌లో అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రతిపక్ష పార్టీలు ప్రచారానికే పరిమితమవుతున్నాయని విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలోని మొత్తం 28 డివిజన్లలోనూ వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం అభ్యర్థి షేక్ సలీం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేన్నర ఏళ్లు కావస్తున్నా ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 40వ డివిజన్లో వైసిపి అభ్యర్థి అల్లం భువన్ కుమార్ ప్రచారం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21:(వార్త ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ 40వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా తనను గెలిపించాలని 40వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి అల్లం భువన్ కుమార్ డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన 40 వ డివిజన్లోని కరెంటు ఆఫీస్ రోడ్డు, సాయి దుర్గ నగర్, జోజి నగర్ ప్రాంతాల్లో ఇంటింటికి పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అల్లం భువన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో డివిజన్లో పారిశుధ్యం, మంచినీటి సమస్య, దోమల బెడద వంటి అనేక సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని విమర్శించారు. డివిజన్ సమస్యల పరిష్కారం కోసం తనను కార్పొరేటర్ గా గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈనెల 28వ తేదీన జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 45 డివిజన్ వైసిపి అభ్యర్థిగా తనకు, మేయర్ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మి కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో 'నాట్య మయూరి' బొమ్మినేని లిఖిత నృత్య ప్రదర్శన.

**గన్నవరం, అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో 'నాట్య మయూరి' లిఖిత తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. ఎంతోకాలంగా ముఖ్యమంత్రిని కలవాలని, ఆయన సమక్షంలో తన నృత్య ప్రతిభను ప్రదర్శించాలని కలలు కన్న లిఖితకు ఈ రోజు చిరస్మరణీయంగా నిలిచింది. ఈరోజుతో ఈమె నాట్య ప్రదర్శన 100వ స్టేజ్ పెర్ఫార్మెన్స్ పూర్తయింది .ఆమె కన్న కలలు నిజమయ్యాయి. ఆ చిన్నారి అలసిపోకుండా మూడు పాటలకు నృత్య ప్రదర్శన చేసి, ఇంకొక పాట కి డాన్స్ చేస్తాను అవకాశం ఇస్తారా అని అడిగింది. అలుపు లేని ఈమె నాట్య ప్రదర్శనకు అందరూ కూడా మంత్రముగ్ధులయ్యారు.గురువు లేకుండా కేవలం యూట్యూబ్ ద్వారా తన ప్రతిభతో, కళ పట్ల ఉన్న ఆసక్తి, పట్టుదలతో ఈ అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్న లిఖితను పలువురు అభినందించారు. ఆమె నృత్య ప్రదర్శనకు ప్రశంసలు లభించడంతో పాటు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.లిఖిత సాధించిన ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మస్తాన్ భాషా, క్లస్టర్ ప్రిన్సిపల్ రాజేష్ , ఈ చాంప్స్ కోఆర్డినేటర్ మిస్సెస్ ఫాతిమా , వైస్ ప్రిన్సిపల్ కుమారి ఈషా రత్నగిరి, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ గర్వంగా ఉందని తెలిపారు. ఆమె తన కళా



ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.లిఖితకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని అందరూ కోరుకుంటున్నారు .



## మినుము సాగులో సమగ్ర పంట యాజమాన్యంపై శిక్షణ





**చేజర్ల అక్టోబర్ 21 (వార్తాప్రభ)** చేజర్ల మండలం చిత్తలూరు గ్రామంలో ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలు (పప్పుధాన్యాలు) కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 40 మంది రైతులకు మినుము పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ఎల్.బి.జి-1030 మినుము మినీకిట్లను పంపిణీ చేశారు.కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా.ఎన్.వి. సరళ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకుని నేలలో తేమ పరిస్థితులకు అనుగుణంగా సరైన సమయంలో మినుము పంటను సాగు చేయాలని సూచించారు. రైతులకు ఎల్.బి.జి-904 మినుము విత్తనాలను పంపిణీ చేస్తూ ఈ రకం పల్లాకు తెగులును తట్టుకునే రకమని తెలిపారు. కిలో విత్తనానికి 2.5 గ్రాముల కార్బెండజిమ్ 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్‌తో విత్తన శుద్ధి చేసుకోవడం ద్వారా ప్రారంభ దశలో సుమారు 15--20 రోజుల వరకు తెగుళ్ల పురుగుల నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డా.కె.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మినుములో కలుపు నియంత్రణ పోషక యాజమాన్యం నేలలో తేమ పరిరక్షణ పురుగు--తెగుళ్ల సమగ్ర యాజమాన్యంపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు.పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులు మినుము సాగులో ఎదురవుతున్న సమస్యలు విత్తన శుద్ధి కలుపు నియంత్రణ పురుగు--తెగుళ్ల నివారణ పోషక యాజమాన్యం తదితర అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## వైఎస్ఆర్సిపి తోనే నగరాభివృద్ధి సాధ్యం: 46వ డివిజన్ అభ్యర్థిని తుపాకుల శ్రీలక్ష్మి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21: (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం 46వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిని తుపాకుల శ్రీలక్ష్మి డివిజన్ లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుపాకుల శ్రీలక్ష్మి మాట్లాడుతు 46వ డివిజన్ లో అవసరమైన చోట వాటర్ పైప్ లైన్లు, విద్యుత్ స్తంభాలు మరమ్మతులు, ఇంటి పట్టాలు తదితర సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. డివిజన్ లో సమస్యలు పరిష్కారం చేసి డివిజన్ ను మోడల్ డివిజన్ గా మారుస్తానని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో నగరంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రోడ్లు,పారిశుధ్యం,మంచినీటి సరఫరా వంటి ప్రజలకు మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా పని చేసిందన్నారు. నేడు కూటమి పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు తుపాకుల గురుమూర్తి రెడ్డి, డివిజన్ నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెదపారుపూడిలో తొలిరోజు 16 నామినేషన్లు.

**టిడిపి 11, వైసీపీ 4, బిజెపి 1.**
**వెంట్రప్రగడ ఎంపీటీసీ అభ్యర్థి భారీ ర్యాలీ.**
**ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా.**







**పెదపారుపూడి, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** ఎంపీటీసీ నామినేషన్లు ప్రారంభమైన తొలిరోజున పెదపారుపూడి మండల పరిధిలోని 9 ఎంపిటిసి సెగ్మెంట్లకు 16 నామినేషన్లు దాఖలయ్యాయని మండల ఎన్నికల అధికారి బాణావతు రవి తెలిపారు. టిడిపి నుండి 11 వైసీపీ నుండి 4 బిజెపి నుండి ఒక నామినేషన్ దాఖలైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా వెంట్రప్రగడ ఒకటవ సెగ్మెంట్ నుండి నామినేషన్ దాఖలు చేసిన పొనుగోటి మమత శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఎంపీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పొనుగోటి మమత మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సూచనలతో మండల స్థాయి నాయకుల సహకారంతో ఎంపీపీ అభ్యర్థిగా నిర్ణయించగా ఈ రోజున నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని, అందుకు పార్టీ పెద్దలకు శాసనసభ్యుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర ప్రగతికి అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి చేస్తున్న సేవలు నాకు ఉత్తేజాన్నిచ్చాయని, వారి స్ఫూర్తితో ప్రజా సేవకు అంకితమవుతానన్నారు. ప్రజల సహకారంతో విజయాన్ని సాధించి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా వైసీపీ నుండి ఎంపీపీ అభ్యర్థిగా నిర్ణయించబడిన గోగం కృష్ణకుమారి ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేశారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చేజర్లలో పటిష్ట భద్రతతో నామినేషన్ ప్రక్రియ



**చేజర్ల అక్టోబర్ 21 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలో ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో తొలిరోజు 8 ఎంపీటీసీ నామినేషన్లు వచ్చినట్లు ఆర్వో అమర్ తెలిపారు.మడపల్లి సెగ్మెంట్ నుండి 4 నామినేషన్లు వేయగా అందులో వైయస్సార్సీపి తరపున ముగ్గురు నామినేషన్ వేయగా ఒకరు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు.అలాగే టికెపాడు సెగ్మెంట్ లో తెలుగుదేశం పార్టీ తరపున ఇద్దరు నామినేషన్ వేసినట్లు తెలిపారు.అలాగే మాముడూరు సెగ్మెంట్ నుండి వైసీపీ తరపున ఇద్దరు నామినేషన్ లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి వివరాలు తెలపడం జరిగింది. నామినేషన్ ప్రక్రియ మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా చేజర్ల మండలంలో సందడి వాతావరణం నెలకొంది తదుపరి రోజు నామినేషన్ ప్రక్రియ జోరుగా కొనసాగుతుందని మండల ప్రజలు నాయకులు చర్చించుకోవడం మొదలుపెట్టారు.ఈ నామినేషన్ ప్రక్రియ పోలీస్ బందోబస్తు పటిష్ట భద్రతతో కొనసాగుతుంది.

## వంగవీటి రాధాకృష్ణ చేతుల మీదుగా బీ-ఫారం అందుకున్న అనూష తిరుపతి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 : (వార్త ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర రాజకీయాల్లో ఎన్నికల సందడి నెలకొన్న నేపథ్యంలో జనసేన పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి అనూష తిరుపతి ఎన్నికల ప్రక్రియలో మరో కీలక అడుగు వేశారు. జనసేన పార్టీ తరఫున పోటీ చేసేందుకు అవసరమైన బీ-ఫారాన్ని విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ మరియు పెనుగొండ సుబ్బారాయుడు చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. అనంతరం ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ బీ-ఫారాన్ని సంబంధిత రిటర్నింగ్ అధికారికి అందజేశారు. పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులకు బీ-ఫారం కీలకమైన పత్రం కావడంతో, దాన్ని అందుకున్న అనంతరం రిటర్నింగ్ అధికారికి సమర్పించడం ద్వారా అనూష తిరుపతి ఎన్నికల ప్రక్రియలో ముందడుగు వేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. జనసేన పార్టీ అభ్యర్థిగా అనూష తిరుపతి ఎన్నికల బరిలో నిలుస్తుండటంతో స్థానికంగా రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు సాగుతున్నాయి. పార్టీ నాయకత్వం సూచనల మేరకు అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తూ ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**మచిలీపట్నం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను జిల్లా పౌరసరఫరాల అధికారులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో సీఎస్ డీటీలతో పాటు జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రేషన్ డీలర్ల సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యక్షులతో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి తాటి శివ రామప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచడం, రేషన్ దుకాణాల పనితీరును సమర్థవంతంగా నిర్వహించడం, ఈ-పాస్ యంత్రాల వినియోగం, రేషన్ కార్డుదారుల మొబైల్ నంబర్ల నమోదు వంటి అంశాలపై చర్చించారు.రేషన్ డీలర్ల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు, వారికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులు సూచించారు. రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణ దరఖాస్తులు, అవసరమైన చెల్లింపులు, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ డీలర్ల మొబైల్ నంబర్లను సంబంధిత సాంకేతిక వ్యవస్థలో నమోదు చేసి, వారికి అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించాలని ఆదేశించారు.రైతు బజార్లలో ధాన్యం కొనుగోలు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులు సూచించారు. ప్రస్తుతం బియ్యం మార్కెట్లో బియ్యం ధరలు అధికంగా ఉన్న నేపథ్యంలో రేషన్ కార్డుదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బీపీఎల్ కార్డుదారులకు కిలో బియ్యాన్ని రూ.49 చొప్పున, కేఎన్ఎం రకం బియ్యాన్ని కిలో రూ.50 చొప్పున అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం విక్రయాలు చేపట్టాలని సూచించారు. బియ్యం కొనుగోలు, నిల్వలు, పంపిణీ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని, రేషన్ డీలర్లకు అవసరమైన సహకారం అందించాలని అధికారులకు సూచించారు.రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర సేవలపై అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సకాలంలో అందించేందుకు సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నిరుపేదల ఆకలి తీరుస్తున్న అభ్యుదయ యువశక్తి సంఘం



**రెడ్డిగూడెం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి):**ఎన్టీఆర్ జిల్లా,రెడ్డి గూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామ నివాసి తటవర్తి నరసింహారావు, నిర్మలమ్మ ద్వితీయ కుమారుడు తటవర్తి. శివశంకర్ కుటుంబపు వితరణతో నేడు రెడ్డిగూడెం దళితవాడ తూర్పు గూడెం నందు అభ్యుదయ యువశక్తి సంఘం వారి వృద్ధాశ్రమంలో అనాధ నిరుపేద వృద్ధులు వికలాంగులకు శివశంకర్ తన తల్లి నిర్మలమ్మ చేతుల మీదగా అన్నదాన కార్యక్రమము జరిగింది . ఈ కార్యక్రమంలో అభ్యుదయ యువశక్తి సంఘం అధ్యక్షులు చింతిరాల. వెంకటేశ్వరరావుమాట్లాడుత వంశీ శివశంకర నా స్టూడెంట్స్ అని వారు వృద్ధాశ్రమానికి టేబుల్స్ ఇచ్చారని, ఈరోజు వారి కుటుంబ చేతుల మీదుగా అన్నదానంజరగటం సంతోషదాయకమని తెలిపినారు. తదుపరి వృద్ధాశ్రమంలో ఉన్న వారందరూ శివశంకర్ మరియు తన తల్లి నిర్మలమ్మ ను దీవించారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రెటరీ చింతిరాల సావిత్రి,కోశాధికారి తాళ్లూరి ఝాన్సీ. తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో నామినేషన్ల సందడి

**తొలిరోజు 11 నామినేషన్లు స్వీకరణ**



**అనుమసముద్రంపేట అక్టోబర్ 21 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏఎస్ పేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. మండలంలోని 10 ఎంపీటీసీ స్థానాలకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించారు.తొలిరోజు 11 నామినేషన్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి డి. వెంకటసుబ్బయ్య తెలిపారు.గుడిపాడు సెగ్మెంట్ లో వైసీపీ నుంచి రెండు స్వతంత్ర అభ్యర్థులుగా రెండు నామినేషన్లు వచ్చాయి. గుంపర్లపాడు ఎంపీటీసీ సెగ్మెంట్ లో వైసీపీ నుంచి మూడు నామినేషన్లు వచ్చాయి. అనుమసముద్రం ఎంపీటీసీ స్థానంలో టీడీపీ నుంచి రెండు నామినేషన్లు వచ్చాయి. చిరమణ ఎంపీటీసీ సెగ్మెంట్: టీడీపీ నుంచి రెండు నామినేషన్లు వచ్చాయి.ఒకే పార్టీ నుంచి రెండు మూడు నామినేషన్లు రావడం పట్ల అధికారులు స్పందిస్తూ, ఒకే పార్టీ నుంచి ఎన్ని నామినేషన్లు వచ్చినా బిఫారం ఉన్న ఒక్కరే అధికారిక అభ్యర్థిగా పరిగణించబడతారని మిగతావారు రెబల్ లేదా డమ్మీ అభ్యర్థులుగా ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 45 వ డివిజన్లో టిడిపి రెబల్ అభ్యర్థినిగా ఎన్నికల బరిలో నిలిచిన పేరాబత్తుల రాజేశ్వరి

**ఎన్నికల్లో కుండ గుర్తుపై పోటీ**



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 21: (వార్త ప్రభ ప్రతినిధి)** ఈనెల 28వ తేదీన జరగనున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో 45వ డివిజన్లో టిడిపి రెబెల్ అభ్యర్థినిగా పేరాబత్తుల రాజేశ్వరి ఎన్నికల బరిలో నిలిచారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నిలిచిన రాజేశ్వరికి ఎన్నికల అధికారులు కుండ గుర్తు కేటాయించారు. తెలుగుదేశం ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ పేరాబత్తుల రమణ సతీమణి అయిన రాజేశ్వరి గత కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం టికెట్ పై పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగింది. ఈ దఫా టిడిపి టికెట్ కోసం ప్రయత్నించినా ఎన్నికల పొత్తులో భాగంగా 45వ డివిజన్ ను జనసేనకు కేటాయించడంతో స్థానిక తెలుగుదేశం నాయకులు, డివిజన్ ప్రజల కోరిక మేరకు ఆమె టిడిపి అభ్యర్థిని పోటీలో నిలిచారు. కాగా ఎన్నికల బరిలో నిలిచిన పేరాబత్తుల రాజేశ్వరినీ పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. ఆమె గెలుపు కోసం తమంతా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన జరిగే నగరపాలక సంస్థ ఎన్నికల్లో కుండ గుర్తుపై ఓట్లు వేసి తన సతీమణి పేరా బత్తుల రాజేశ్వరిని గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అన్ని వేళల తాము అందుబాటులో ఉంటామని చెప్పారు.

## మోదీపై అభ్యంతరకర పోస్టుల కలకలం.. పోలీసులను ఆశ్రయించిన బీజేపీ

**ఎట్రా కొత్తగూడెం కాంగ్రెస్ పేరుతో ప్రచారం..**
**బాధ్యులపై చర్యలకు ఎ. పద్మ ఫిర్యాదు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధాని నరేంద్ర మోదీని రావణాసురుడిగా చిత్రీకరిస్తూ, ఆయన దిష్టిబొమ్మను దహనం చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ ప్రచారంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ సుజాతనగర్ మండల అధ్యక్షురాలు ఎ. పద్మ పోలీసులను ఆశ్రయించారు.

**సోషల్ మీడియా పోస్టులపై అభ్యంతరం** ఎట్రా కొత్తగూడెం కాంగ్రెస్ పేరుతో ప్రచారమైన పోస్టులపై సమగ్ర విచారణ జరిపి, వాటి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించాలని ఎ. పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. పోస్టుల్లోని అంశాలపై వాస్తవాలను నిర్ధారించి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొల్లి నరేంద్రబాబు, సుజాతనగర్ మండల కన్వీనర్ అన్నవరపు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గాగిలాపూర్ చెరువులో విషాదం.. వలస కార్మికుడి అనుమానాస్పద మృతి



**దుండిగల్, అక్టోబర్ 21, (వార్తాప్రభ) :** దుండిగల్ పరిధిలోని గాగిలాపూర్ చెరువులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న ఓ వలస కార్మికుడు శవమై తేలిన ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, నదియా జిల్లా నబద్వీప్ ప్రాంతానికి చెందిన నారాయణ చంద్ర దేబ్‌నాథ్ (48), అమీ దేబ్‌నాథ్ కుమారుడు, గాగిలాపూర్ ప్రాంతంలో నివాసముంటూ శ్రీ సాయి టెక్నో కాంట్రాక్టర్స్ ద్వారా గ్రాన్యూల్స్ ఫార్మా కంపెనీలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనితో పాటు అదే ప్రాంతానికి చెందిన కమలేందు దాస్ కుమారుడు దాస్ (44) కూడా అదే సంస్థలో హెల్పర్‌గా పనిచేస్తూ ఇతనితో కలిసి ఉంటున్నాడు. కొంతకాలంగా కుటుంబ సంబంధిత సమస్యల కారణంగా నారాయణ చంద్ర దేబ్‌నాథ్ తీవ్రమైన మానసిక ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం గాగిలాపూర్ చెరువులో ఆయన మృతదేహం నీటిపై తేలుతూ ఉండటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తును వేగవంతం చేశారు.

## సిఐఎస్ఎఫ్ ఎస్ఐగా ఉద్యోగం సాధించడం తొరూరు ప్రాంతానికే గర్వకారణం.

**హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్.**

**పేర్ల ముకేశ్ ను అభినందించి సన్మానించిన హ్యూమన్ రైట్స్ కమిటీ.**



**తొర్రూరు అక్టోబర్ 21 (వార్తాప్రభ):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణానికి చెందిన పేర్ల ముఖేష్ సిఐఎస్ఎఫ్ ఎస్ఐగా ఉద్యోగం సాధించడం తొర్రూరు ప్రాంత పరిధిలో పాటు మహబూబాబాద్ జిల్లాకే గర్వకారణమని హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ అన్నారు. బుధవారం హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఆధ్వర్యంలో నర్కుటి రామారాజు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ పేర్ల ముఖేష్కు మిఠాయి తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ బేడ బుడగ జంగాలలో ఇలాంటి ఉద్యోగాలు మరిన్ని సాధించాలని వెనకబడ్డ వర్గాలలో చైతన్యం తీసుకురావాలని అన్ని రంగాలలో ముందు ఉండాలని యువతి యువకులకు పిలుపునిచ్చారు. సాయి నగర్ చెందిన పేర్ల దుర్గయ్య సమ్మక్క దంపతుల కుమారుడు పేర్ల ముఖేష్ ఉద్యోగం సాధించేలా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్కుటి రామారాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య, బిక్షము తూర్పాటి సాయి, నర్కుటి వెంకన్న, పస్తం ప్రసాదు. అల్లంమస్తాన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోటకూర వజ్రేష్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్.



**జవహర్ నగర్, అక్టోబర్ 21(వార్తా ప్రభ):**మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూఈ సందర్భంగా ఆత్మీయంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరం.దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.

## పలకరింపు పరవశం

నవ్వుతూ పలకరిస్తే
జగమంతా బంధువులే
కఠినంగా మారితే
అంతటా శత్రువులే
జన క్షేమం కోరితే
వచ్చును స్వర్గధామము
అనిశంబు కృషి చేస్తే
విజయమే దాసోహము
ఆదర్శం చాటితే
అందరికి ఉపయోగము
అనుమానం దాటితే
పెనుభూతంమటుమాయము
అసూయే ప్రవేశిస్తే
బ్రతుకంతా అయోమయము



విచ్ఛిన్నమగును బంధము
బహు దూరం అనురాగము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ఆశయాలు కొనసాగించాలి.

**నేడు పండుగ సాయన్న 166వ జయంతి...**

**తొర్రూరు అక్టోబర్ 21 (వార్తాప్రభ):** పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్రకు ఆధారం పండుగ సాయన్న.. ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించ దగినవాడు మహనీయుడు బహుజన రాజ్యస్థాపనకు కృషిచేసినడు ధీరుడు పండుగ సాయన్న.. 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో హత్య చేయబడ్డాడు.. దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడు. ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు పండుగ సాయన్న... ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను హతమార్చారు. పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయకులు 12 మెట్ల కిన్నెరపై వీరోచితంగా గానం చేస్తారు. సాయన్న 1840 నుంచి 1900 మధ్య కాలానికి చెందినవాడు. అతని తల్లి సాయమ్మ, తండ్రి అనంతయ్య. అతను తెలంగాణలోని మహబూబ్ నగర్‌కు దగ్గర నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామానికి చెందినవాడు. అతను గ్రామీణ క్రీడల్లో ఆరితేరినవాడు. 20 కేజీల గుండును అవలీలగా ఒక్కచేత్తో లేపే వాడట. ఎద్దులబండిని ఒక్క చేతితో లేపి విసిరేవారని ఈ సంచార జతుల కథలు పాటలలో తేటతెల్లమవుతుంది

**-భూస్వాములు పెత్తందార్ల కుట్లతో అరెస్టు హత్య...**ప్రజల్లో సాయన్నకు పెరుగుతున్న ఆదరాభిమానాలను భూస్వాములు తట్టుకోలేక తప్పుడు కేసులు పెట్టించి నిజాంపై ఒత్తిడి తెచ్చి అతనిని అరెస్టు అరెస్టు చేయించి... తరువాత సాయన్నను చంపడానికి పథకం వేసినట్లు చరిత్ర ఆధారాలు కనిపిస్తున్నాయి. జంగు జలాల్ ఖాన్, మిన్‌సాబ్ ఎస్పీ నాయకత్వంలో సాయన్నను అరెస్టు చేసి హతమార్చే కుట్రను ప్రజలు నిరసిస్తారు. కొందరు పెద్దమనుసులు సాయన్నను విడుదల చేయించాలని వనపర్తి మహారాణి శంకరమ్మపై ఒత్తిడి తీసుకురావడంతో. ఆయన జైలునుంచి విడుదల కావాలని ప్రజల్నించి పెద్దఎత్తున ఒత్తిళ్లు పెరిగాయి. ఆగ్రహించిన జనం జిల్లా జైలుపై దాడికి దిగి జైలును బద్దలుకొడతారు. కానీ సాయన్న అక్కడ ఉండడు. కనబడ్డ పోలీసులపై ప్రజలు తిరగబడతారు. ప్రజల ఆగ్రహం కట్టలు తెగుతుంది. వనపర్తి రాణి శంకరమ్మ రంగంలోకి దిగి ప్రజల పక్షాన నిలబడింది. నిజాం రాజు మీర్ మహబూబ్ ఆలీఖాన్ను కలిసింది.




"పండుగ సాయన్నను ప్రజల కోరిక మేరకు విడుదల చేయాలని" విజ్ఞప్తి చేసింది. అతనిని వదిలివేయడానికి పదివేల రూపాయలు "జమానత్"గా కట్టింది. ప్రజల డిమాండ్ కు తలవంచి నిజాం సర్కార్ "మార్ మత్. చోడో" అని హుకుం జారీ చేసింది. ఆ ఉత్తర్వులతో రాణి శంకరమ్మ నలుగురు పెద్దమనుషులతో సహా పాలమూరుకు వచ్చింది. ఐతే సాయన్నను ఎలాగైనా హతమర్చాలని తలచిన భూస్వాములు మరల కుట్ర పన్నారు. "మార్ మత్. ఛోడో" అనే స్టే ఆర్డరును తమకు అనుకూలంగా ఉన్న ఎస్పీ మోహితి మిన్ సాబ్, జంగన్‌లాల్, పట్వారి వెంకట్రావుల సలహాతో ఆర్డరులోని "మార్" తరువాత విరామ బిందువునుంచి, "మార్. మత్ చోడో" అని మార్చి వేసారు. దీని అర్థం ప్రకారం "చంపండి. వదలకండి" అని. ఈ ఉత్తర్వు ప్రకారం సాయన్నకు మరణశిక్ష విధిస్తారు. పండుగ సాయన్న తల నరికి మొండెం ఒక దగ్గర, తల ఒక దగ్గర విసిరేస్తారు. ప్రజలు ఆగ్రహంతో ఎస్పీ కార్యాలయం పైకి పోతారు. ఎస్పీ జనాగ్రహాన్ని చూసి గుండె పోటుతో చనిపోతాడు. నాగిరెడ్డి, వెంకట్రావు, పెద్దిరెడ్డి రాంరెడ్డి తదితర భూస్వాములు దావత్ చేసుకుంటున్న ప్రభుత్వ వసతి గృహాన్ని వేలాది మంది ప్రజలు చుట్టుముట్టి తగులబెడతారు. అందులోనే వారు మాడి మసైపోతారు.

**-పండుగ సాయన్నను బందిపోటుగా చిత్రీకరించిన ఆధిపత్య వర్గాలు.. కొత్తూరు రమేష్.**

పండుగ సాయన్న నిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు



సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందినప్పటికీ ఆధిపత్య వర్గాల వారు ఒక్కటయి పండుగ సాయన్న ప్రజలలో మంచి పేరు సంపాదిస్తున్నాడని మనకు పోటీ అవుతాడని ముందే గమనించిన ఆధిపత్య వర్గాలు ఆయనను బందిపోటుగా చిత్రీకరించారని మత్స్య పారిశ్రామిక రంగాల మహబూబాబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. అతను ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేసిన మహనీయుడని అన్నారు. ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇళ్లపై పడి గోదాములు పగులగొట్టి ధాన్యం బస్తాలు బైటకు తెచ్చి పంచి పెట్టాడని... సాయన్న సొంతంగా ఆయుధాలు సొంతంగా తయారు చేసుకుని ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని బహుజన రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు పండుగ సాయన్న అని కొనియాడారు. అలాంటి పండుగ సాయన్నను ఆదర్శంగా తీసుకొని నేటి బహుజనులందరూ ఐక్యంగా బహుజన రాజ్యం కోసం ఉద్యమించాలని రమేష్ ఆకాంక్షించారు. ఇప్పటికీ పండుగ సాయన్న మరణించిన రోజును మర్చిపోకుండా వేలాదిమంది ఆయన సమాధి దగ్గరకొచ్చి నివాళులర్పిస్తారు. జయంతి ఉత్సవాలు జరుపుతారు. అతని చరిత్రను ఇప్పటికీ సజీవంగా ఉంచింది సంచార జాతుల, దళిత, బహుజన కళాకారుల కంఠాలే. వీళ్లు వూరూరా తిరుగుతూ సాయన్న చరిత్రను పాటల ద్వారా చెప్పడం వల్లనే పండుగ సాయన్న జీవిత చరిత్ర మనకు అర్థమవుతుందని రమేష్ అన్నారు. మహబూబ్ నగర్ కు చెందిన న్యాయవాది బెక్కం జనార్ధన్ పండుగ సాయన్నపై ఒక నవల రాశారని... చారిత్రక ఆధారాలు తక్కువగా లభించే ఈ కథను దొరికిన ఆనవాళ్లతోనే ఉన్నతంగా రచించాడని.. అంతేకాకుండా ప్రస్తుతం ఏ.ఎం.రత్నం మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్‌లో పండుగ సాయన్న జీవిత చరిత్ర పై సినిమాను నిర్మిస్తున్నారని... ఈ చిత్రంలో పండుగ సాయన్న పాత్రలో పవన్ కళ్యాణ్ నటిస్తున్నాడని అంతటి మహనీయుడి ఆశయాలను బహుజనులందరూ కొనసాగించాలని కొత్తూరు రమేష్ కోరారు. బహుజన రాజ్య స్థాపనకు కృషి చేస్తూ తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతిని తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ 22న అధికారికంగా నిర్వహిస్తుంది దానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని రమేష్ అన్నారు.

# అమలాపురంలో అత్యాధునిక ఎస్ఆర్ గ్రానైట్స్ ప్రారంభం

● రూ.12 కోట్లతో బైపాస్ రోడ్డులో నూతన షోరూమ్ ● పొన్నాడ సతీష్‌కు ప్రముఖుల అభినందనలు




**అమలాపురం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గృహ నిర్మాణ రంగానికి నాణ్యమైన గ్రానైట్ ఉత్పత్తులను అందించాలనే లక్ష్యంతో అమలాపురం బైపాస్ రోడ్డులో అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ గ్రానైట్స్, సతీష్ ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. దాదాపు రూ.12 కోట్ల పెట్టుబడితో అమలాపురానికే తలమానికంగా ఈ గ్రానైట్స్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, తెలుగుదేశం జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి,మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యేలు రాపాక వరప్రసాద్, వైసీపీ నాయకులు పినిపే శ్రీకాంత్, వైసిపి సిఇసి సభ్యులు పితాని బాలకృష్ణ, జనసేన నాయకుడు మండేల బాబీ తదితర ప్రముఖులు హాజరయ్యారు. సంస్థ అధినేత, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌ను అభినందించారు. పొన్నాడ సతీష్ కుమార్ కుమారులు సుమంత్ రేవంత్ లు ఈ గ్రానైట్స్ వ్యాపారాన్ని చూసుకుంటారని ఆయన తెలిపారు.ఆధునిక గృహాలు, వాణిజ్య సముదాయాల నిర్మాణంలో గ్రానైట్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సంస్థను ఏర్పాటు చేశారు.అత్యాధునిక ప్రదర్శనశాల,విభిన్న డిజైన్లు,రంగులు, నాణ్యమైన గ్రానైట్ ఉత్పత్తులతో వినియోగదారులకు అతి తక్కువ ధరకు మెరుగైన ఎంపికలు అందించేందుకు ఈ సంస్థ సిద్ధమైంది. అమలాపురం బైపాస్ రోడ్డులో అందుబాటులోకి వచ్చిన ఈ షోరూమ్ నిర్మాణ రంగానికి సంబంధించిన వినియోగదారులకు ఒకే చోట విభిన్న గ్రానైట్ రకాల ఎంపికకు అవకాశం కల్పించనుంది. ప్రముఖ రాజకీయ నాయకుల హాజరుతో ప్రారంభోత్సవ కార్యక్రమం సందడిగా సాగింది. నూతన వ్యాపార సంస్థ విజయవంతంగా అభివృద్ధి చెందాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కజారియా, జాగ్వార్,జాన్సన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కృత్తివెన్ను ఎంపీపీ కూటమి అభ్యర్థిగా వెంకటేశ్వరమ్మ నామినేషన్....



**కృత్తివెన్ను, అక్టోబర్ 21వార్తా ప్రభ** స్థానిక సంస్థల ఎన్నికల,నేపథ్యంలో కృత్తివెన్ను మండలానికి సంబంధించి కూటమి ఎంపీపీ అభ్యర్థిగా నడకుదుటి చిన వెంకటేశ్వరమ్మ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కృత్తివెన్ను ఎంపీడీవో ఆఫీసు కూ కూటమి నాయకులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ ధృవీకరణ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండలానికి చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## కృత్తివెన్ను వైసిపి జడ్పిటిసి అభ్యర్థి నామినేషన్...



**కృత్తివెన్ను అక్టోబర్ 21వార్తా ప్రభ** కృత్తివెన్ను, మండలం చెందిన వైసీపీ జడ్పిటిసి అభ్యర్థి బుధవారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. కృత్తివెన్ను మండల జడ్పిటిసి గా వైసీపీ తరపున పులగం సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి వైసిపి అభ్యర్థిగా నామినేషన్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కృత్తివెన్ను మండలశీ నుంచి వైసీపీ శ్రేణులు భారీ కాన్వాయ్ గా బయలుదేరి ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవం.

**2 వేల మందికి అన్నదానం నిర్వహించిన శ్రీకృష్ణ సేవాసమితి.**



**పెదపారుపూడి, అక్టోబర్ 21 (వార్తాప్రభ)** పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో దసరా నవరాత్రుల ముగింపు కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగాయి. ఇందులో భాగంగా గ్రామ యువత, భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి రథాన్ని లాగుతూ గ్రామంలో రథోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని తిలకించిన భక్తులు భక్తి భావంతో పులకించి పోయారు. గ్రామాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, పంటలు సమృద్ధిగా పండేలా చూడాలని, తమ చల్లని చూపులతో పిల్లాపాపలను కాచి కాపాడాలని వేడుకున్నారు. అనంతరం శ్రీకృష్ణ సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.

## నామినేషన్ ప్రక్రియ పై మురళీ కృష్ణం రాజు సమీక్ష



**నర్సాపురం అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నరసాపురం నియోజవర్గంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మురళిరాజు పర్యటనవైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలపై నామినేషన్లు వేసే కార్యక్రమంలో పాల్గొని ముఖ్య నాయకులు, కార్యకర్తలుతో సమావేశమై చర్చిస్తున్న నర్సాపురం పార్లమెంట్ పరిశీలకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి మురళీకృష్ణం రాజు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం డిప్యూటీ తహసీల్దార్ మృతి పట్ల తీవ్ర విచారం

**మాజీ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌పై సస్పెన్షన్‌కు తీర్మానం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, యూనియన్ క్రమశిక్షణ, ఐక్యత లక్ష్యంగా బుధవారం కొత్తగూడెం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన TUWJ జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.యూనియన్ మాజీ జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్‌పై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. యూనియన్ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం తెలిపారు.

**భద్రాచలం ఘటనపై విచారం** భద్రాచలంలో డిప్యూటీ తహసీల్దార్ మృతి పట్ల సమావేశం తీవ్ర విచారం వ్యక్తం చేసి, మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపింది. ఈ ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ సభ్యులను విచారణ పూర్తయ్యే వరకు బాధ్యతల నుంచి తాత్కాలికంగా తప్పించాలని రాష్ట్ర కమిటీని కోరుతూ తీర్మానం చేసినట్లు జిల్లా అధ్యక్షుడు నవీన్ తెలిపారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి** అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు మంజూరు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని జాగు వెంకటరత్నం పేర్కొన్నారు. యూనియన్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని జాతీయ మండలి సభ్యుడు బీవీ రమణారెడ్డి తెలిపారు. సమావేశంలో జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక పోరుకు సిద్ధం-ప్రజా సమస్యలపై యుద్ధం

**విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 21 :(వార్త ప్రభ ప్రతినిధి )** 44వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కూరాకుల నాగేశ్వరరావు (నాగ) ఎన్నికల ప్రచార కార్యక్రమం భాగంగా బుధవారం మెగా రోడ్ షో నిర్వహించారు. 44వ డివిజన్ టేనర్ పేట టి ఎమ్ హెచ్ స్కూల్ అడ్డరోడ్డు కొత్త రామాలయం నుండి మాజీ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిని శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి ఈ రోడ్ షో లో పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ మెగా రోడ్ షో లో పాల్గొన్నారు.42వ డివిజన్ మిల్క్ ప్రాజెక్టు అడ్డరోడ్డు మీదగా లంబాడి పేట 43వ డివిజన్ మార్క్ పేట అల్లి నగర్ కలరా హాస్పటల్ తదితర ప్రాంతాల్లో ఈ పర్యటన జరిగింది. మేయర్ గా తనకి, స్థానిక కార్పొరేటర్ అభ్యర్థి గా కూరాకుల నాగ కి ఫ్యాన్ గుర్తుపై ఓటెయ్యాలని మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఓటర్ల కి విజ్ఞప్తి చేశారు.

## పుష్పశయ్య అలంకరణలో దర్శనమిచ్చిన జగన్మాత

● శరన్నవరాత్రి మహోత్సవాలు దిగ్విజయంగా ముగింపు..



**గుడివాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు దిగ్విజయంగా ముగియడంతో ఆలయంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. శ్రీ పుష్పశయ్య అలంకరణలో సర్వాంగ సుందరంగా ముస్తాబైన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రంగురంగుల పుష్పాలతో, సుగంధ పరిమళాల మధ్య శయ్యపై పవళించిన జగన్మాత రూపాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. నవరాత్రుల పాటు అమ్మవారిని నిష్ఠతో ఆరాధించిన భక్తులకు ఈ పుష్పశయ్య దర్శనం కనువిందు చేసింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుడివాడలో సాంస్కృతిక సందడి...

### స్పందన ఆర్ట్స్ ఆధ్వర్యంలో హాస్య నాటికలు

**గుడివాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కళాభిమానులకు శుభవార్త! గుడివాడలో మరోసారి కళా సందడి మొదలవ్వబోతోంది. స్పందన ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు ఘనంగా ఏర్పాటు చేయబడ్డాయి. పత్రికా & మీడియా మిత్రులకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ స్పందన కార్యదర్శి శ్రీ నరహరి శెట్టి ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు.

**వేదిక, సమయం వివరాలు :** ది. 25-10-2026, ఆదివారం సాయంత్రం 6-30 ని.లకు.. గుడివాడ రాజేంద్రనగర్ 2వ లైనులోని శ్రీ జి.వి. పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ నందు ఈ కార్యక్రమం జరగనుంది. ప్రదర్శించబోయే ప్రదర్శనలు : 1. బాబోయ్ పెళ్ళా? (హాస్య నాటిక) ప్రదర్శన : శ్రీ సూర్యోదయ ఆర్ట్స్, చిలువూరు వారు రచన & దర్శకత్వం : డా. చిలువూరు నాగేశ్వరరావు పర్యవేక్షణ : గంగోత్రి సాయి 2. ఇరుకు గదులు (నాటిక) ప్రదర్శన : సరిగమ సంగీత పరిషత్, గుడివాడ వారు రచన : వల్లూరు శివప్రసాద్ దర్శకత్వం : శీరం శ్రీనివాసరావు కావున కళాభిమానులైన పత్రికా & మీడియా మిత్రులందరూ, కళాప్రియులందరూ 25-10-2026 ఆదివారం సాయంత్రాన్ని ముందుగా రిజర్వు చేసుకొని, సమయానికి విచ్చేసి ప్రదర్శనలను తిలకించి, ఆస్వాదించి, పత్రికా ముఖంగా మీ స్పందన తెలియజేసి, కళలను ప్రోత్సహించవలసిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

## పాడి రైతుల సమస్యలు తెలుసుకున్న డా. దాసరి బాలవర్ధనరావు

● పాడి రైతులతో మాట్లాడి దాణా నాణ్యత పెంపుపై సూచనలు స్వీకరణ



**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ డా. దాసరి వెంకట బాలవర్ధనరావు బాపులపాడు మండలం రంగన్నగూడెం పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార సంఘాన్ని సందర్శించారు. గ్రామంలో నిర్వహించిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాల సంఘాన్ని సందర్శించి పాడి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పశువుల దాణా నాణ్యతను మరింత పెంచాలని ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, పాల సంఘం అధ్యక్షుడు మొవ్వ శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్ (బుజ్జి) మాజీ సర్పంచ్ కసుకుర్తి రంగమణి, మాజీ ఎంపీటీసీ పుసులూరు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కనకవల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ నియోజకవర్గంలో తొలి రోజు మందకోడిగా నామినేషన్లు..

**అవనిగడ్డ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** మండల పరిషత్ ప్రాదేశిక సభ్యుల (ఎంపిటిసి)ఎన్నికకు సాధారణ స్థానిక సంస్థల నామినేషన్ల ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైంది.రాజకీయంగా రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత.సంతరించున్న అవనిగడ్డ నియోజకవర్గంలో తొలి రోజు మందకోడిగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.చల్లపల్లి , అవనిగడ్డ మండలాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.అత్యదికంగా మోపిదేవి మండలంలో ఎనిమిది, ఘంటసాల మండలంలో మూడు , కోడూరు మండలంలో నాలుగు , నాగాయలంక మండలంలో రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## శ్రీ సూర్య లక్ష్మీ సూర్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు

### టిడిపి జెడ్పిటిసి పోటీ అభ్యర్థిని మట్టా సుజాత వేణుగోపాల రావు దంపతులు



**విస్సన్నపేట,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి దేవాలయంలో టిడిపి జడ్పిటిసి పోటీ అభ్యర్థిని మట్టా సుజాత (బీసీ లేడీ) వేణుగోపాలరావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరికీ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు కలగజేయాలని కోరుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు నరసాపురం గ్రామ సర్పంచి అభ్యర్థిని గోటేటి మాధవి (ఓసి మహిళ) సుబ్రహ్మణ్యేశ్వర రావు దంపతులు వారికి పట్టు శాలువాతో సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘన సన్మానం నిర్వహించారు. జడ్పిటిసి అభ్యర్థినిగా అత్యధిక మెజార్టీ సాధించాలని కోరుకుంటున్నామని సుబ్రహ్మణ్యేశ్వర రావు చెప్పారు. ఆలయ పూజారుల చేతుల మీదుగా వేద ఆశీర్వాదం అందుకున్నారు.

## చిన ఎరుకపాడులో అమ్మవారి చండీ హోమ వైభవం !

### శాంతాదేవిగా దర్శనమిచ్చిన అష్టలక్ష్మి -భక్తులకు పరవశం..





**గుడివాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** గుడివాడ మండలం చిన్న ఎరుకపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ముగిశాయి. "సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే" అనే నినాదాల మధ్య, ముగింపు వేడుకల్లో జగన్మాత అమ్మవారు శాంత దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి, అభయహస్తంతో అనుగ్రహించారు. అమ్మవారి శాంతి స్వరూపాన్ని దర్శించుకున్న భక్తులు పులకించిపోయారు. ఈ సందర్భంగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు ట్రస్టీ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో, ప్రముఖ వేద పండితులు శ్రీమాన్ చలమచర్ల మురళీకృష్ణమాచార్యులు వారి పర్యవేక్షణలో వేద మంత్రోచ్ఛారణల మధ్య చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. హోమ గుండం నుంచి వచ్చిన పవిత్ర జ్వాలలు, వేద ఘోషతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం వేద పండితులు మాట్లాడుతూ... పరమ పూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి దివ్య ఆశీస్సులతో, శ్రీ అష్టలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు దేవస్థానంలో మరకత శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం, గోశాల, యాగశాలలను నిర్మించి, అనేక ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇది భక్తి మార్గానికి, ధర్మ ప్రచారానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చండీ హోమంలో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

**ఆధ్యాత్మిక సందేశం :** శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నవరాత్రుల్లో ఆరాధించడం వల్ల సకల శుభాలు, శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని పండితులు తెలిపారు.

## గుడివాడలో 9 నట్జ్ సరికొత్త స్టోర్ ప్రారంభం

● ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియం కాంప్లెక్స్ లో నూతన ఫ్రాంచైజీని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం, పాత కంకిపాడు రోడ్డులోని ఇండోర్ స్టేడియం న్యూ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 9 నట్జ్ ఫ్రాంచైజీని గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫ్రాంచైజీ నిర్వాహకులు ఎమ్మెల్యే రాముకు, కూటమి నాయకులకు అక్కడ అందుబాటులో ఉన్న సహజసిద్ధమైన ఆహార పదార్థాలను పరిచయం చేశారు. వాటిలోని పోషక విలువలు, ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను వివరించారు.

**ఆరోగ్యకర ఆహారపు అలవాట్లే మంచి జీవనశైలికి పునాది : ఎమ్మెల్యే రాము..** ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ఎంతో అవసరమని అన్నారు. మారుతున్న జీవనశైలిలో ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని, శరీరానికి అవసరమైన పోషకాలు అందించే సహజసిద్ధమైన ఆహార పదార్థాలను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మంచి జీవనశైలికి పునాది వేస్తాయని పేర్కొన్నారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో సహజసిద్ధమైన, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ లు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందిస్తూ వ్యాపార సంస్థలు ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. నూతనంగా ప్రారంభించిన 9 నట్జ్ ఫ్రాంచైజీ నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఫ్రాంచైజీలోని వివిధ ఆహార ఉత్పత్తులను ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, దింట్యాల రాంబాబు, 9 నట్జ్ ఫ్రాంచైజీ నిర్వాహకులు దేవనబోయిన శివ, వంగపల్లి కీర్తన, దేవనబోయిన వరలక్ష్మి, జనసేన నాయకులు షేక్ నాగూర్ భాష, కొడమల గంగాధర్, జెబి ఖాన్, లోయ రాజా, జెఏసీ నాయకులు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకర్, షేక్ మహబూబ్ సుభాని తదితరులు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో వైభవంగా శ్రీ కోదండరామస్వామి దేవస్థానం

● మహిషాసురమర్దిని, రాజరాజేశ్వరి అలంకారాల్లో అమ్మవారి దర్శనం.. దీపోత్సవం, శమీ పూజ.. ఘనంగా నిమజ్జనం







**హనుమాన్ జంక్షన్,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. తొమ్మిదవ రోజు అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా, పదవ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు, దీపోత్సవం, శమీ పూజ భక్తులను ఆకట్టుకున్నాయి. నవరాత్రుల్లో భాగంగా నవగ్రహ పూజ, కలశ పూజ, అష్టలక్ష్మి పూజ, సామూహిక సహస్ర కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. తొమ్మిదవ రోజు పూజలకు కొల్లి శంకర్రావు, శివలీల దంపతులు, పదవ రోజు రాజరాజేశ్వరి దేవి అలంకరణ, పూజలకు ఉప్పల కిరణ్ కుమార్, భవాని దంపతులు ప్రత్యేక సేవలందించారు. పరుచూరి ధన కోటేశ్వరరావు, సత్యశ్రీ దంపతులు ప్రసాద సేవకు సహకరించారు.

**దీపాల వెలుగుల్లో దివ్య దర్శనం..** శ్రీ కోదండరామస్వామివారికి పచ్చ కర్పూరంతో వెంకటేశ్వర స్వామివారి నామాన్ని అలంకరించి, ప్రత్యేక వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు. విద్యుత్ దీపాలను నిలిపివేసి ప్రమిదల వెలుగుల్లో స్వామివారి దర్శనాన్ని ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతమ్మ తల్లి, లక్ష్మణస్వామి, భక్త ఆంజనేయస్వామివారితో కూడిన స్వామివారి దివ్యరూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు రాత్రి 11:45 గంటల వరకు ఆలయానికి వచ్చారు. ఆలయ అర్చకుడు విష్ణు పాండ్యా వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. స్వామివారి సేవకు ప్రతిరోజూ సుమారు ఐదు గంటలు కేటాయిస్తూ ఆయన చేస్తున్న నిస్వార్థ సేవ భక్తులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

**22 నెలలుగా నిరంతర ఆధ్యాత్మిక సేవ..** ఆలయ పర్యవేక్షకులు పరుచూరి రామకృష్ణ, పరుచూరి సుకన్య దంపతులు గత 22 నెలలుగా ప్రత్యేక పూజలు, అలంకరణలు, నామసంకీర్తనలు, పండుగ కార్యక్రమాల నిర్వహణకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ భక్తిశ్రద్ధలతో దైవ కైంకర్యాలను కొనసాగిస్తున్నారు. దసరా పర్వదినాన శమీ పూజను ఘనంగా నిర్వహించి, అమ్మవారికి విశేష హారతులు సమర్పించారు. అనంతరం 11వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత మహిళా భక్తులు దుర్గాదేవి నామస్మరణతో అమ్మవారిని రంగయ్య అప్పారావుపేట మంచినీటి కోనేరు వద్దకు తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డపనేని సుశీల, పొట్లూరి నాగమల్లేశ్వరి, లింగం పద్మజ్యోతి, కొల్లిపర శివ నాగేశ్వరమ్మ, మున్నంగి శివకుమారి, పరుచూరి వెంకటసుబ్బమ్మ, లింగినేని జయలక్ష్మి, సజ్జా రంగవధిని, దొడ్డపనేని భారతి లక్ష్మి, యార్లగడ్డ నాగరత్నమ్మ తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించిన దాతలు, భక్తులు, సేవకులకు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కోదండరామస్వామివారి, అమ్మవారి అనుగ్రహంతో భక్తులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## వైసీపీ ఎంపీపీ అభ్యర్థిగా వాసిరెడ్డి జమీలు నామినేషన్



**రౌతులపూడి,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం అధ్యక్షుడు (ఎంపీపీ) అభ్యర్థిగా వాసిరెడ్డి జమీలు నామినేషన్ దాఖలు చేశారు.ఈయన వెంట ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ముద్రగడ గిరి ఉన్నారు.ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ రౌతులపూడి మండల సమగ్ర అభివృద్ధి కాంక్షించే ప్రతి ఒక్కరూ ఎంపీపీ అభ్యర్థి వాసిరెడ్డి జమీల్ ను ఆశీర్వదించాలని ముద్రగడ గిరిబాబు కోరారు.

## మొదటి రోజు నామినేషన్లు నిల్





**మైలవరం /జి.కొండూరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 21న ప్రారంభమైంది. మైలవరం మండలం, జి.కొండూరు మండలాల్లో తొలి రోజు నామినేషన్ల నిల్ (Zero). మైలవరం మండలంలో మొత్తం 19 ఎంపీటీసీ స్థానాలకు గాను తొలి రోజు ఏ ఒక్కరూ కూడా నామినేషన్ వేయలేదు. అలాగే జి.కొండూరు మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు గాను తొలిరోజు ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదు.మైలవరం మండలం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, అలాగే జి.కొండూరు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుమారి కె. నాగమల్లిక ఆధ్వర్యంలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 23 వరకు కొనసాగుతుంది.ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు.

## ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు నేటి నుంచి ఈ నెల 23 వరకు నామినేషన్ల స్వీకరణ

● ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్న పోలీసు అధికారులు



**కోడూరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్ల సమయంలో రాజకీయ పార్టీలకు ఎటువంటి విభేదాలు తలెత్తకుండా కోడూరు ఎస్సై కే.నాగరాజు ఉన్నతాధికారుల సూచనలతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కోడూరు మండల పరిషత్ కార్యాలయం దగ్గర 100 మీటర్ల లోపు ఎవరు గుంపులుగా ఉండకూడదని సభలకు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి ఉండాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో జరిగే సమయంలో ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పారదర్శకతా నీ చోటెక్కడ?

● ఎంపీటీసీ నామినేషన్లకు పాత్రికేయులకు ప్రవేశం లేదా?! ● ఇదెక్కడి చోద్యం...



**గుడ్లవల్లేరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** స్థానిక ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో పారదర్శకత కరువైంది. పాత్రికేయులను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఎన్నికల కమీషన్ పేరిట దూరంగా ఉంచారు. దీనితో ఈ ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోయిందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇదెక్కడి చోద్యమని ప్రశ్నిస్తున్నారు. పారదర్శకత లేని ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరి గుట్టు...ఎక్కడ రట్టు అవుతుందోనని...ఈ కొత్త నిబంధనలను ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్నారని ఇదొక చోద్యంగా ప్రజలు పెదవి విరిస్తున్నారు.

## శ్రీ వేంటేశ్వరుని సన్నిధిలో ముగిసిన దసరా ఉత్సవాలు...





**గుడ్లవల్లేరు,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో దసరా నవరాత్రుల ముగింపు వేడుకలను కనులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వరునికి వేద మంత్రోచ్ఛరణ నడుమ వేద పండితులు విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారితో పాటు స్వామివారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా స్వామివారికి భక్తులు టెంకాయలు, పండ్లు సమర్పించి బ్రహ్మరధం పట్టారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నసమారాధన చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి భక్తిప్రపత్తులతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# జాతీయ సరస్ మేళాను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

- వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి అభిప్రాయాల సేకరణ
- సందర్శకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎంల పనితీరు పరిశీలన





**విజయవాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** విజయవాడలోని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళాను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ బుధవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. మేళా ప్రాంగణంలోని వివిధ స్టాళ్లను సందర్శించి, దేశవ్యాప్తంగా వచ్చిన స్వయం సహాయక సంఘాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు ప్రదర్శనకు ఉంచిన ఉత్పత్తులను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, నాణ్యత, ధరలు, విక్రయాల వివరాలను స్టాళ్ల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు, విక్రయదారులతో ముఖాముఖి గా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినియోగదారులు, విక్రయదారులతో మ-ఖాముఖి నిర్వహించి, ఉత్పత్తుల నాణ్యత, ధరలు, విక్రయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మేళాలో పాల్గొన్న స్వయం సహాయక సంఘాల మహిళలకు తగిన వ్యాపార అవకాశాలు లభిస్తున్నాయా, విక్రయాలు ఏ విధంగా సాగుతున్నాయి అనే అంశాలపై ఆరా తీశారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ అవకాశాలు కల్పించడంతో పాటు, వారి నైపుణ్యానికి తగిన గుర్తింపు, ఆర్థిక స్వావలంబన లభించేందుకు జాతీయ సరస్ మేళా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

**మొబైల్ ఏటీఎంల పరిశీలన..** మేళాకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్న సందర్శకులకు నగదు లావాదేవీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన మొబైల్ ఏటీఎం వాహనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వాటి పనితీరును సమీక్షించి, సందర్శకులకు నిరంతర సేవలు అందేలా చూడాలని, నగదు ఉపసంహారణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత బ్యాంకు అధికారులకు సూచించారు.

**సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..** మేళా ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, భద్రతా ఏర్పాట్లు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు, చేతివృత్తుల కళాకారులు తయారు చేస్తున్న ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడేందుకు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో జాతీయ సరస్ మేళాను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా మహిళా సంఘాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కలెక్టర్ పరిశీలనలో ఎన్టీఆర్ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచార రావు, సెర్ప్ (అడ్మిన్) డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో అక్టోబర్ 23, 24 తేదీల్లో 17వ ఇండియన్ ఫార్మా ఫెయిర్

- దేశవ్యాప్తంగా 70కి పైగా ఔషధ తయారీ సంస్థల భాగస్వామ్యం
- 6,000 నుంచి 8,000 మంది ఫార్మా రంగ నిపుణులు హాజరవుతారని అంచనా






**విజయవాడ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** ఔషధ రంగంలో తయారీదారులు, పంపిణీదారులు, వ్యాపారవేత్తలు, ఫార్మా రంగ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే 17వ ఇండియన్ ఫార్మా ఫెయిర్ అక్టోబర్ 23, 24 తేదీల్లో విజయవాడలోని ఎంజీ రోడ్ సమీపంలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నారు అని తెలిపారు. అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు ఫార్మెక్సిల్ ఇండియా వ్యవస్థాపకులు, మాజీ డైరెక్టర్ జనరల్, భారత ప్రభుత్వ నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్.పి.పి.ఎ) మాజీ డైరెక్టర్ అప్పాయి పద్మనాభుని ఈ ప్రదర్శనను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రదర్శనకు కృష్ణా జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మద్దతు, సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ ఫార్మాఫెయిర్ కు అసోసియేషన్ అధ్యక్షుడు సి.సి. కేశవరావు, కార్యదర్శి పి. మురళీకృష్ణ సహకారంతో కార్యక్రమం నిర్వహించబడుతోందని తెలిపారు. బుధవారం నాడు జరిగిన విలేఖరుల సమావేశంలో బి.ఎస్.బండారి ఈ కార్యక్రమ వివరాలను వివరిస్తూ... ఈ ఏడాది ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 70కి పైగా ఔషధ తయారీ సంస్థలు పాల్గొననున్నాయి. మెడికెంట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, సైకోకేర్ హెల్త్, ఫిజికెమ్ ఫార్ములేషన్, జెనిప్ ఫార్ములేషన్, బెస్ట్ బయోటెక్, తిరువిజన్ మెడికేర్, సురక్ష ఫార్మా, యునైటెడ్ లాబొరేటరీస్, సెంట్ క్యూర్, బజాజ్ ఫార్ములేషన్స్, బజాజ్ న్యూట్రాస్యూటికల్స్, యూనిగ్రో ఫార్మాస్యూటికల్, బయోఫార్ లైఫ్‌సైన్సెస్ తదితర సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయి అని తెలిపారు. ఈ ఫెయిర్‌లో ఫార్ములేషన్స్, జనరిక్ మందులు, న్యూట్రాస్యూటికల్స్, సౌందర్య ఉత్పత్తులు, మూలికా మరియు ఆయుర్వేద ఉత్పత్తులు, పశువైద్య ఔషధాలతో పాటు థర్డ్ పార్టీ తయారీ, కాంట్రాక్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, పీసీడీ ఫ్రాంచైజీలు, లోన్ లైసెన్సింగ్, ఎగుమతులకు సంబంధించిన సేవలు ప్రదర్శించబడతాయి అని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి సుమారు 6,000 నుంచి 8,000 మంది ఫార్మా రంగ నిపుణులు హాజరవుతారని నిర్వాహకులు అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ఫెయిర్ లో మార్కెటింగ్ సంస్థలు, ఔషధ పంపిణీదారులు, ఎగుమతి సంస్థలు, ఆసుపత్రుల కొనుగోలు విభాగాల ప్రతినిధులు, స్టాకిస్టులు తదితరులు పాల్గొననున్నారు అని అన్నారు. ఔషధ తయారీదారులు తమ ఉత్పత్తుల నాణ్యతను ప్రదర్శించేందుకు, బ్రాండ్ గుర్తింపును పెంపొందించుకునేందుకు, నూతన వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రిటైలర్లు, హోల్‌సేలర్లు, పంపిణీదారులు కొత్త ఉత్పత్తులను తెలుసుకోవడానికి, ధరలు మరియు నాణ్యతను పోల్చి చూడడానికి, వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఈ వేదిక దోహదపడుతుందని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఫార్మా వాణిజ్యానికి విజయవాడను ఒక ముఖ్యమైన కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంలో ఇండియన్ ఫార్మా ఫెయిర్ కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. విలేఖరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సి.సి. కేశవరావు, కార్యదర్శి పి. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డి.కె. బాలాజీ.

- నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని ఆదేశం.
- అభ్యర్థులకు అవసరమైన సమాచారం, సూచనలు అందించడంలో హెల్ప్‌డెస్క్‌లు సమర్థవంతంగా పనిచేయాలని సూచన.




**అవనిగడ్డ,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు--2026 షెడ్యూల్‌లో భాగంగా తొలి రోజు ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డి.కె. బాలాజీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపిదేవి, చల్లపల్లి మండలాల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను, నామినేషన్ల స్వీకరణ తీరును, అధికారుల విధుల నిర్వహణను సమీక్షించారు.

**మోపిదేవి మండలంలో నామినేషన్ కేంద్రం పరిశీలన..** మోపిదేవి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించి, అభ్యర్థులకు అందిస్తున్న సేవలు, వారికి అవసరమైన సమాచారం మరియు సూచనలు అందించే విధానం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే ప్రతి అభ్యర్థికి అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని, నామినేషన్ పత్రాలు నింపడం, అవసరమైన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని హెల్ప్‌డెస్క్ సిబ్బందికి సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం నామినేషన్లు స్వీకరిస్తున్న రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వోలు) నిర్వహిస్తున్న విధులు, నామినేషన్ పత్రాల పరిశీలనకు సంబంధించి తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ పత్రాల్లో అభ్యర్థుల పేర్లను స్పష్టంగా తెలుగులో, వారి స్వదస్తూరితో నమోదు చేయించాలని సూచించారు. అలాగే అభ్యర్థుల సంప్రదింపు నంబర్లను నిబంధనలకు అనుగుణంగా సేకరించడం ద్వారా ఎన్నికలకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని వారికి చేరవేయడానికి వీలవుతుందని తెలిపారు.

**చల్లపల్లి మండలంలో నామినేషన్ల స్వీకరణపై పర్యవేక్షణ... నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి..** అనంతరం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అక్కడి అధికారులతో మాట్లాడి, నామినేషన్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు, సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్నికల మార్గదర్శకాల అమలు తీరును సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, ఎన్నికల హ్యాండ్‌బుక్‌లో పేర్కొన్న మార్గదర్శకాలు, నిబంధనలు, సూచనలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశ వరకు అప్రమత్తంగా వ్యవహరించాలని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ను కలిసిన ఐ. అండ్ పి ఆర్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు




**అమరావతి, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఉదయం సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ను సచివాలయంలోని వారి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు డైరెక్టర్‌కు ఇండోర్ ప్లాంట్ మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపి, మెమోరాండంను సమర్పించారు. డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ ను కలిసిన వారిలో విశ్రాంత సంయుక్త సంచాలకులు కె. రాజబాబు, అసోసియేషన్ అధ్యక్షులు కె.జయరావు, ట్రెజరర్ యస్ శ్రీనివాస జీవన్, సంయుక్త కార్యదర్శి డి. వి.రమణమూర్తి, సభ్యులు జి. వెంకటేశ్వర రావు, జి. సాంబశివరావు, పబ్లిక్ సిటీ సెల్ ఉపసంచాలకులు రామాంజనేయులు తదితరులు ఉన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి క్షేత్రస్థాయిలో సమాచార శాఖను బలోపేతం చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు ,కార్యవర్గ సభ్యులు డైరెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం,వారికిసంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ సమస్యలపై చర్చించారు. సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగుల సంక్షిప్త సమాచారంతో రానున్న ఫిబ్రవరి మాసంలో వెలువరించనున్న సావనీర్ కమ్ డైరెక్టరి ముద్రణ కొరకు ప్రకటన రూపంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఫిబ్రవరి నెలలో విజయవాడలో నిర్వహించనున్న అసోసియేషన్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరుకావాలని డైరెక్టర్ ని ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భముగా డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ శాఖపరంగా వివిధ కేడర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీతో క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలనే తన మనసులో కూడా ఉందని తన భావాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు.

# బంటుమిల్లి జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా బొర్రా రమేష్ నామినేషన్..



**కృత్తివెన్ను,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** మండల జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా అర్తమూరు గ్రామ మాజీ సర్పంచ్ బొర్రా రమేష్ తన నామినేషన్ సెట్ ను బుధవారం మచిలీపట్నం జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు . అర్తమూరు గ్రామ మాజీ సర్పంచ్ గా, మాజీ ఎంపీటీసీ గా బలమైన సామాజిక వర్గం నాయకుడిగా అపార రాజకీయ అనుభవం వున్నా నాయకుడిగా మంచి పేరు ప్రఖ్యతలు కలిగిన బొర్రా రమేష్ ను బంటుమిల్లి జడ్పీటీసీ వైసీపీ అభ్యర్థిగా ఉప్పాల రాము ఖరారు చెయ్యడం, మండల వైసీపీ క్యాడర్లో ఇ ప్పటికే సంబరాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా బొర్రా రమేష్ వార్తా ప్రభ ప్రతి నిధితో మాట్లాడుతూ తనకు అవకాశం యిచ్చి జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో దింపిన పెడన వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము కూ కృతజ్ఞతలు అని, తన జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ఉప్పాల రాము ఫాలోవర్స్ అందరు భారీ స్థాయిలో పాల్గొని ఈ వారం రోజులు ప్రచారం కార్యక్రమం విజయవంతం చెయ్యాలి అని, ఎన్నికల ప్రచారంలో అందరు తనకు వెన్నుదన్నుగా ఉండి ప్రతి గ్రామంలో వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అందించిన నవరత్నాలు పథకాల గురించి ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై అందరు ఓటేసి వైసీపీ తరపున నిలబెట్టిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ మునిసిపల్ అభ్యర్థులను, వైసీపీ మద్దతుతో బరిలో నిలిచే పంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబెర్ లా భారీ విజయానికి కృషి చేద్దామని అన్నారు......

# భారీ ర్యాలీగా బంటుమిల్లి ఎంపీపీ కూటమి అభ్యర్థి దింటకూర్తి ధనలక్ష్మి మధు సూదన్ రావు నామినేషన్....

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్



**కృత్తివెన్ను,అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** మండల ఎంపీపీ గా మహా కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అర్తమూరు గ్రామ మాజీ ప్రెసిడెంట్ దింటకూర్తి ధనలక్ష్మి మధు సూదన్ రావు బుధవారం పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ సమక్షంలో ఎన్నికల రిటర్నింగ్ పత్రాలు సమర్పించారు. మణిమేశ్వరం గ్రామం నుంచి, బంటుమిల్లి మండలం ఎంపీడీఓ కార్యాలయం వరకు మహా కూటమి నాయకులు, బంటుమిల్లి మండల ప్రజలు బైక్ ర్యాలీగా నామినేషన్ కూ మద్దతు తెలుపుతూ ఎంపీడీఓ కార్యాలయంకూ చేరుకున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కూటమి నాయకులు కూనపురెడ్డి వీరబాబు, బొర్రా కాశీ, దింటకూర్తి మధు, ఇల్లూరి లీలా కృష్ణా బొల్లా శ్రీనివాస్ రావు, యడ్లపల్లి రూకేష్ రేవు గోపాల కృష్ణా జొన్నలగడ్డ కొండా రాజులపాటి రమేష్, సన్నాల ప్రసాద్, జక్రయ్య, బజానీ, పెందుర్రు కొండా, బడుగు వెంకటేశ్వర్రావు పాలడుగుల వెంకటేశ్వర్రావు, గుడవల్లి తాతయ్య, టీడీపీ, జనసేన కిరణ్ గుప్తా ఆకునూరి రత్నం తదితర బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.......

# డ్రగ్స్ కేసులో నాపై సీబీఐ విచారణ చేయించండి

- మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి
- ఎమ్మెల్యే కొండబాబు పాలనలో అవినీతి, అక్రమాలు
- సింగిల్ నంబర్ ఆటపై ఎస్పీ స్పందించాలి
- కార్మికులకు రావాల్సిన బకాయిలు, మత్స్యకారుల రాయితీలపై సమాధానం చెప్పాలి




**కాకినాడ, గోధూళి, అక్టోబర్ 21 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో సింగిల్ నంబర్ ఆట విచ్చలవిడిగా సాగుతోందని, దీనిపై కాకినాడ జిల్లా ఎస్పీ స్పందించి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కాకినాడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)పై పలు ఆరోపణలు చేశారు. వైసీపీకి చెందిన కార్యకర్త రోకళ్ల సత్యనారాయణ కేరళలో డ్రగ్స్ ఉన్న బ్యాగుతో కస్టమ్స్ అధికారులకు దొరికిపోయారని చెప్పారు. ఒక మిత్రుడు బ్యాగును అందించారని దానిని తీసుకొస్తుండగా పట్టుబడినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యే కొండబాబు మా ఎన్డీఏ ప్రభుత్వం ఉంటే తనను అరెస్టు చేయించేవాడిని చెప్పడం హాస్యాస్పదమన్నారు. డ్రగ్స్ తరలింపులో తన ప్రమేయం ఏమీ లేదని దీనిపై సిబిఐతో విచారణతో చేయించాలన్నారు. తన ప్రమేయం ఉంటే రాజకీయాలకు దూరం అవుతానని లేని పక్షంలో కొండబాబు రాజకీయాలకు దూరం అవుతారా అని చెప్పారు. ఎయిర్‌పోర్టులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయని, ఈ విషయం ఎమ్మెల్యే కొండబాబు తెలుసుకోవాలని ద్వారంపూడి అన్నారు. ఈ వ్యవహారంపై అనుమానాలు ఉంటే అధికారంలో ఉన్న ఆయన సీబీఐ విచారణ కోరాలని సూచించారు. మాట్లాడే ప్రతి మాటకు నిజానిజాల ఆధారాలు ఉండాలని ద్వారంపూడి హితవు పలికారు.

**కార్మికులకు తీవ్ర నష్టం..** రైస్ ఎగుమతులకు సంబంధించిన వ్యవహారంలో కార్మికులకు రావాల్సిన సుమారు రూ.1,000 కోట్ల మే-ర నష్టం వాటిల్లిందని ద్వారంపూడి ఆరోపించారు. కాకినాడలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 600 కోట్ల నిధులు తీసుకొచ్చానని తెలిపారు. తమ హయాంలో వేసిన రహదారులపైనే ప్రస్తుతం ఎమ్మెల్యే కొండబాబు తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టర్ల నుంచి నాలుగు శాతం చొప్పున వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు చేశారు. ఒక్కో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నుంచి 25 లక్షల చొప్పున లంచాలు తీసుకున్నారని విమర్శించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన వివరాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు.

**డ్రగ్స్ ఆరోపణలు నిరూపించాలి..** డంపింగ్ యార్డు సమీపంలో తాను డ్రగ్స్ వ్యాపారం చేశానంటూ కొండబాబు ఆరోపిస్తున్నారని, రెండున్నరేళ్లుగా ఈ ఆరోపణల్లో ఒక్కటైనా నిరూపించలేకపోయారని ద్వారంపూడి అన్నారు. తనపై ఆరోపణలు చేయడానికి బదులు ఆధారాలు చూపించాలని సవాల్ చేశారు. కొండబాబు, ఆయన కుమారులకు కార్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. వైసీపీకి చెందిన సత్య అనే నాయకుడు, అరుణ్‌కుమార్ వ్యవహారంపై తనకు సమాచారం ఉందని ద్వారంపూడి పేర్కొన్నారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ తెలియాల్సి ఉంది.

**జనసేన మద్దతుతోనే గెలుపు..** జనసేన మద్దతు లేకపోతే కాకినాడలో కొండబాబుకు రాజకీయ స్థానం ఉండదని ద్వారంపూడి వ్యాఖ్యానించారు. కాకినాడలో మూడో బ్రిడ్జి నిర్మాణం ఏమైందని ప్రశ్నించారు. నగరంలో అభివృద్ధి పనులు, ఇతర అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాకినాడలో జరుగుతున్న అక్రమ వసూళ్లకు సంబంధించి ఎమ్మెల్యే కొండబాబుపై విమర్శలు గుప్పించారు. హత్యకు గురైన సతీష్‌రెడ్డి భార్య ఆరోపణలు చేసిన తర్వాత కట్ అవుట్ శ్రీనును తప్పించారని పేర్కొన్నారు. బాల త్రిపుర సుందరి ఆలయంలో జూదం ఆటతో సంబంధం ఉన్నవారికి డైరెక్టర్ పదవులు కట్టబెట్టడం ఏమిటని ప్రశ్నించారు.

**మత్స్యకారులకు రాయితీలు ఏవీ?..** కాకినాడలో సింగిల్ నంబర్ ఆట విచ్చలవిడిగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ద్వారంపూడి ఆరోపించారు. దీనిపై జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మత్స్యకారులకు అందాల్సిన రాయితీలు అందడం లేదని, వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారని జూదం, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎమ్మెల్యే వనమాడికి లంచాల ఇవ్వడంతో కాకినాడలో విచ్చలవిడిగా జరుగుతున్నాయన్నారు. కాకినాడలో జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్యే కొండబాబు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు సుంకర విద్యాసాగర్, మీసాల ఉదయ్ కుమార్, సంగాని బ్రహ్మం, జేడీ పవన్ కుమార్, గద్దేపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188